జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శనివారం 3 అక్టోబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :260 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

## తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు



- మండే ఎండల వేళ ఐఎండి గుడ్‌న్యూస్
- కేరళలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు
- అక్టోబర్ 4- 6 మధ్య భారీ వర్షాలకు అవకాశం
- తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటకలోనూ వానలు
- ఏపీ, రాయలసీమలో బలమైన ఈదురుగాలుల హెచ్చరిక

# రతనాల సీమగా రాయలసీమ




- అనంత్ అంబానీ తెలుగు బిడ్డ.. మనందరి ముద్దు బిడ్డ
- ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవసాయంలో మార్పులకు నాంది
- సీఎం చంద్రబాబు వెల్లడి
- రైతుల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్
- రూ.1 లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**మదనపల్లె**

ఇవాళ్టి నుంచి అనంత్ అంబానీ తెలుగు బిడ్డ.. మనందరి ముద్దు బిడ్డ. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవసాయ రంగంలో పెనుమార్పులకు నాంది పలుకుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అన్నమయ్య జిల్లా- మదనపల్లెలో అంతర్జాతీయ ఉద్యాన కేంద్రం, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సీమ చరిత్రలో అక్టోబర్ 2, 2026 నిలిచిపోతుంది. రాయలసీమను రతనాల సీమగా చేస్తామని చెప్పాం.. చేసి చూపించాం. అన్నదాతకు ఉపయోగపడేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్. ఐఐవీలో మేనేజ్‌మెంట్ లీడర్లు, ఐఐఖీ టెక్నాలజీ నిపుణులు తయారవుతారు. అనంత్ అంబానీ ఏ ప్రాజెక్ట్ చేపట్టినా జయప్రదం చేసేవరకూ వదిలిపెట్టరు. మోదీ సహకారంతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా మార్చబోతున్నాం. - మిగతా3లో

## ఉపాధ్యాయుల కేడర్ ఖరారు

- జిల్లా స్థాయిలోనే ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు
- 95 శాతం పోస్టులు స్థానికులకే
- రాష్ట్రంలో ఉపాధ్యాయుల కేడర్, స్థానికతను నిర్ధారిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లు, వారి సమాన కేడర్ ఉద్యోగులను జిల్లా కేడర్‌గా ప్రభుత్వం ప్రకటించింది.



**అమరావతి**

రాష్ట్రంలో ఉపాధ్యాయుల కేడర్, స్థానికతను నిర్ధారిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రపతి ఉత్తర్వులు-2025 కు అనుగుణంగా సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లు, వారి సమాన కేడర్ ఉద్యోగులను జిల్లా కేడర్‌గా ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు నిబంధనలను నిర్దేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి.సాయి ప్రసాద్ వేర్వేరు జీవోలు విడుదల చేశారు. మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలల్లో పనిచేసే 23 రకాల టీచర్లను జిల్లా కేడర్‌లో చేర్చారు. ఇందుకు సంబంధించి - మిగతా3లో



## జాతిపితకు ఘన నివాళి

- మహాత్మా గాంధీకి ప్రధాని మోదీ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి నివాళి
- రాజ్‌ఘాట్‌లో బాపూజీకి అంజలి ఘటించిన ప్రధాని మోదీ
- నివాళులర్పించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓం బిర్లా
- విజయ్‌ఘాట్‌లో శాస్త్రికి నివాళులర్పించిన ప్రధాని, ప్రముఖులు

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే

- కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్
- ముంబయి శివాజీ పార్క్‌లో భారీ నిరసన
- ముంబయి శివాజీ పార్క్ కేంద్రంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- సీజేపీకి వ్యతిరేకంగా ముంబైలోనే జెన్ నెక్స్ట్ ముంబై బృందం కూడా ఆందోళనలు



## పరిశుభ్రంగా ఉండాలంటే సామాజిక బాధ్యత రావాలి



- పరిశుభ్రత సామాజిక బాధ్యత.. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర
- చెత్తను సమస్యగా చూడడం లేదు
- సంపదగా మార్చుకునే విధానం ఉంది
- విజయవాడ ఏ కన్వెన్షన్‌లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం చంద్రబాబు
- స్వచ్ఛత అనేది ప్రజల జీవనంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు పిలుపు
- రాష్ట్రంలో జీరో గార్బేజ్ కోసం కృషి చేస్తున్నాం
- శుభ్రత విషయంలో రెండేళ్లుగా మార్పు కనిపిస్తోంది
- స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో మన పట్టణాలు, గ్రామాలు అద్భుతమైన ప్రతిభ కనపరుస్తున్నాయి

**అమరావతి**

స్వచ్ఛత అనేది ప్రజల జీవనంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత అనుకునే ధోరణి మారాలని సూచించారు. ప్రజల ఆలోచనా విధానం కూడా స్వచ్ఛంగా ఉండాలని అన్నారు. విజయవాడ ఏ-కన్వెన్షన్‌లో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం పాల్గొన్నారు. స్వచ్ఛ గ్రామాలు, పట్టణాలు సంస్థలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. అదేవిధంగా నెట్ జీరో అంశంపై ఐఐటీ కాన్పూర్-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మధ్య సీఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం జరిగింది. ఈ క్రమంలో సీఎం మాట్లాడుతూ చెత్తను సమస్యగా ప్రభుత్వం చూడటం లేదని దాని నుంచి సంపద సృష్టించే విధానాలను అమలు చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో జీరో గార్బేజ్ కోసం కృషి చేస్తున్నామని, శుభ్రత విషయంలో రెండేళ్లుగా మార్పు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో మన పట్టణాలు, గ్రామాలు అద్భుతమైన ప్రతిభ కనపరుస్తున్నాయని తెలిపారు. 22 విభాగాల్లో, 130 రాష్ట్రస్థాయి అవార్డులు, 2044 జిల్లా స్థాయి అవార్డులు ఇస్తున్నామని అలానే స్వచ్ఛ - మిగతా3లో



## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

- 'సర్'లో తొలగించిన అర్హులను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు
- దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా విపక్షాలు నిరసనలు
- దీంతో కీలక ప్రకటన చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- సర్ ప్రక్రియలో తొలగించిన అర్హులైన ఓటర్లను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు జారీ

## అమరావతి సురక్షితమైనది

- నిర్మాణాలు పూర్తయితే చుక్క నీరు నిలబడదు
- రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణాలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ
- నెదర్‌ల్యాండ్ ఇంజనీర్ల సహాయంతో డిజైన్
- 200 సంవత్సరాల వర్షపు నమోదు ఆధారంగానే డిజైన్

**అమరావతి**

ఇటీవల కురిసిన వర్షానికి అమరావతి మునిగిపోతుందని కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ మండిపడ్డారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో కొద్దిమేర నీరు నిల్వ ఉందని, అలాగే వాగుల్లో ఉన్న నీటిని ముంపుగా చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాలు పూర్తయితే అమరావతిలో ఎక్కడా చుక్క నీరు నిలబడదని స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా పొన్నూరులో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మీడియాతో మాట్లాడారు. నెదర్‌ల్యాండ్ - మిగతా3లో



# చొప్పెల్ల గ్రామ పంచాయతీ వద్ద ఘనంగా మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు.



**ఆలమూరు అక్టోబర్ 2(ప్రజాజ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ, శాస్త్రిజీల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, సత్యం, గ్రామ స్వరాజ్యం వంటి విలువలను సమాజానికి అందించారని గుర్తుచేశారు. లాల్ బహదూర్ శాస్త్రి దేశ సేవకు అంకితమై, నిజాయితీ, నిరాడంబరత, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన అహింసా మార్గం, శాస్త్రిజీ బోధించిన దేశభక్తి,కర్తవ్యనిష్ఠలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, పరిశుభ్రత, సేవాభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛత, సామాజిక బాధ్యత, ప్రజాసేవపై అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి, జనసేన పార్టీ ఆలమూరు మండలం అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య, బిజెపి ఆలమూరు మండలం అధ్యక్షుడు సుంకర శ్రీరామ్,కూటమి నాయకులు నైనాల శ్రీరామచంద్రమూర్తి, నాగిరెడ్డి స్వామి, బళ్ళ హరికృష్ణ, సకుమళ్ల రాముడు,మద్ది సతీష్ వెన్నా భీమశంకరం, సోము శ్రీనివాస్, గుత్తుల ఆంజనేయులు, ఆకుల రాజు, పంచాయతీ సెక్రటరీ పాలంగి రాజు,కూటమి నాయకులు, గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బంది,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్,ఆశా వర్కులు, అంగన్వాడీ సిబ్బంది,డ్వాక్రా యానిమేటర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## తాతకు దక్కని గౌరవం.

**జయంతి వేడుకలకు నోచుకోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం.**



**నంద్యాల రుద్రవరం:అక్టోబర్=02 ప్రజాజ్యోతి** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఆయన జయంతి రోజున పూల దండ వేసేవారు కూడా లేక పోవడంతో గాంధీ తాతకు ఇవ్వాల్సిన గౌరవం దక్కలేదు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను అధికార లాంఛనాలతో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించాల్సి ఉంది. అయితే ఎందుకు విరుద్ధంగా అధికారులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన విగ్రహం దగ్గర గాంధీ జయంతి వేడుకలు నిర్వహించలేదు. ఒక్క అధికారి కూడా గాంధీ తాతకు పూలమాల కూడా వేయకుండా అవమానపరిచారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను విస్మరించిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి: ఏపీయూడబ్ల్యూజే డిమాండ్

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి వినతిపత్రం సమర్పించిన ఏపీయూడబ్ల్యూజే నంద్యాల జిల్లా కమిటీ సంఘం నేతలు**

**నంద్యాల :అక్టోబర్ =02 ప్రజాజ్యోతి** జర్నలిస్టుల చిరకాల కోరికలు, న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యు జే), ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) నాయకులు కోరారు. 'జర్నలిస్టుల కోరికల దినోత్సవం' సందర్భంగా నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ, సమాజ హితం కోసం ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిరంతరం శ్రమిస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించడం, హెల్త్ కార్డుల ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించడం, పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయడం వంటి ప్రధాన డిమాండ్లను మంత్రి ఫరూక్ గారి దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రం స్వీకరించిన అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభంగా నిలిచే పాత్రికేయుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే గౌరవాధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మధుబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ భాష రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఖండే శ్యాంసుందర్ లాల్ మరియు ఐజేయూ సంఘాల ముఖ్య నాయకులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.





## రెండో పట్టణంలో 'ఉక్కుపాదం సీఐగా సుధాకర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**గొడవలు,అసాంఘిక కార్యకలాపాలపై కఠిన వైఖరి**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు**




**నంద్యాల అక్టోబర్=02 ప్రజాజ్యోతి** నంద్యాల పట్టణం నంద్యాల రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా జి.సుధాకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో నంద్యాల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఆయన..పాత పట్టణ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ, గొడవలు,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించిన అధికారిగా గుర్తింపు పొందారు. తాజాగా రెండో పట్టణ బాధ్యతలు చేపట్టడంతో సమస్యాత్మక వ్యక్తుల్లో గుబులు మొదలైనట్లు తెలుస్తోంది ఈ సందర్భంగా సీఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనూ ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని గొడవలకు పాల్పడే వారిపైనా,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ..ప్రజలకు ఇబ్బందులు కలిగించే కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి,పోలీసు గస్తీని ముమ్మరం చేస్తామని తెలిపారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలు,బహిరంగ ప్రదేశాల్లో గొడవలు,యువతను తప్పుదోవ పట్టించే అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు ప్రజలకు ఇబ్బంది కలిగించే వ్యక్తుల విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకూ తలొగ్గకుండా చట్టం ప్రకారం వ్యవహరిస్తాం..తప్పు చేసిన వ్యక్తి ఎంతటి వారైనా నిబంధనల మేరకు చర్యలు తప్పవు. అదే సమయంలో అమాయక ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు అందుబాటులో ఉంటారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలి" అని సీఐ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు భద్రతా భావన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని సీఐ తెలిపారు. పోలీసుల పనితీరుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అనుమానాస్పద కార్యకలాపాలు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఘటనలపై సమాచారం అందించాలని కోరారు. సమాచారమిచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు గతంలో వన్‌టౌన్‌లో తనదైన శైలిలో విధులు నిర్వహించిన సుధాకర్ రెడ్డి..ఇప్పుడు రెండో పట్టణంలో బాధ్యతలు చేపట్టడంతో పోలీసింగ్‌పై ఆసక్తి నెలకొంది. సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై నిఘా,రాత్రి గస్తీ,నేరాల నియంత్రణ,ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తే రెండో పట్టణంలో శాంతిభద్రతలు మరింత పటిష్టం అయ్యే అవకాశం ఉంది సీఐగా బాధ్యతలు స్వీకరించిన జి.సుధాకర్ రెడ్డికి పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు

## ఆలమూరు శ్రీ జనార్దన స్వామివారి ఆలయంలో అన్నదానానికి భోజనం ప్లేట్లు, గ్లాసులు ఇతర సామాగ్రి అందజేత

**ఆలమూరు అక్టోబర్ 2(ప్రజాజ్యోతి):**నవ జనార్దన ఆలయాల్లో నాలుగవ క్షేత్రమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్దన స్వామి ఆలయంలో ప్రతీ శనివారం దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం జరుగుతున్న అన్నదానం నిమిత్తం గ్రామానికి చెందిన కీ.శే గెద్దం మాణిక్యాంబ జ్ఞాపకార్థం వారి కోడళ్లు భవాని, గీతాజ్యోతి రూ.25వేలతో స్టీలు ప్లేట్లు, గ్లాసులు, గరిటెలు మొదలైన వద్దన సామాగ్రి శుక్రవారం అందజేశారు. దేవస్థానం చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, అర్చకులు అంగర భగవానాచార్యులు వారిని అభినందించారు అన్ని దానాల్లో అన్నదానం ఉత్తమమైనదని, అన్నదానం నిమిత్తం భక్తులకు అవసరమైన సామాగ్రి అందించడం చాలా సంతోషంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తోరాట శివ, చల్లా ఉమా సతీష్,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గాంధీజీ చూపిన శాంతి, అహింసా మార్గాలు ఆచరణీయం

**: రాష్ట్ర న్యాయ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**ఘనంగా మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు**

**గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి**





**నంద్యాల: అక్టోబర్ =02 ప్రజాజ్యోతి** జాతిపిత మహాత్మా గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం అందించిన సేవలు, చూపిన సత్యం, శాంతి, అహింసా మార్గాలు నేటికీ సదా ఆచరణీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద గల గాంధీజీ విగ్రహానికి రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఆయన సిద్ధాంతాలు, ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సామరస్యాల పరిరక్షణకు యువత బాధ్యతాయుతంగా కృషి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, పరిశుభ్రత, సమానత్వం వంటి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ఆర్డీవో విశ్వనాథ్ , మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంఈఓ నాగభూషణం రెడ్డి, అడ్వకేట్ రామచంద్రరావు, మాజీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, మాజీ కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్ , కృపాకర్, పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, కామిని మల్లికార్జున, తాటికొండ బుగ్గ రాముడు, జాకీర్, బోయ రామకృష్ణ, మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, పసుపులేటి నారాయణ, అక్బర్, విజయ గౌరీ, పద్మ, నాజీరా మరియు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు.

## గాంధీ జయంతి రోజున ప్యాపిలిలో సీపీఐ నిరసన సిఈసి తొలగింపు, ఎస్ ఎల్ ఆర్ రద్దు చేయాలని డిమాండ్




**(ప్రజాజ్యోతి న్యూస్) ప్యాపిలి, అక్టోబర్ 2:** గాంధీ జయంతి సందర్భంగా ప్యాపిలి పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతిత్వం, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మహేష్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, ఎన్నికల సంఘం పూర్తిగా స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ ఎల్ ఆర్ ప్రక్రియను పూర్తిగా రద్దు చేయాలని, అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపును వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగించకూడదని, ప్రతి ఓటరుకు తన ఓటు హక్కును కాపాడుకునే అవకాశం కల్పించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, రాజకీయ కారణాలతో అర్హులైన పౌరుల ఓటు హక్కుకు భంగం కలిగించే ఏ చర్యనైనా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య విలువలు, పౌర హక్కులు, ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు.

**డిమాండ్లు:**
- కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలి.
- ప్రక్రియను పూర్తిగా రద్దు చేయాలి.
- అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపును వెంటనే ఆపాలి.
- ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలి.
- ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.

ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రామకృష్ణ, రవి, శీను, నాయుడు, పెద్దిరాజు, రాజేష్, అమాలి సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొడవలి గ్రామంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**బి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు**

**గ్రామంలో గ్రామసభ ఏర్పాటు - పాల్గొన్న ప్రజలు, నాయకులు**



**గొల్లప్రోలు: అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామసభలో స్వర్ణ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నక్కా బద్రి, కూటమి నాయకులు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.

## ఆలమూరులో శ్రీకృష్ణుని ఆలయం సమీపంలో బ్రాహ్మణ సంఘ భవనానికి స్థలం కేటాయింపు, ఎమ్మెల్యే బండారుకు కృతజ్ఞతలు తెలిపిన సంఘ సభ్యులు.



**ఆలమూరు అక్టోబర్ 2(ప్రజాజ్యోతి):** ఆలమూరు మండల సూర్య గాయత్రి బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి మండల కేంద్రమైన ఆలమూరులో శ్రీకృష్ణుని ఆలయం సమీపంలో స్థలం కేటాయింపు జరిగింది. సంఘ అభివృద్ధికి భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావును సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కొత్తపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్‌ను, ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈదల సత్తిబాబును, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు జరగడంతో బ్రాహ్మణ సంఘ సభ్యులకు శాశ్వత వేదిక అందుబాటులోకి రానుందని వారు తెలిపారు. భవిష్యత్తులో సంఘ సమావేశాలు, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను భవనంలో నిర్వహించుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సంఘ అభివృద్ధికి స్థలం కేటాయించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు, సహకరించిన కూటమి నాయకులకు సంఘ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సూర్య గాయత్రి ఆలమూరు మండల బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో సమస్యలు పరిష్కరించాలి

**-- ఎంపీడీవోకు బీజేపీ నాయకుల వినతి**



**నందవరం, అక్టోబర్ 02(ప్రజా జ్యోతి ):** మండలంలోని పూలచింత గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నందవరం మండల బీజేపీ అధ్యక్షులు రాజశేఖర్ స్వామి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ఉన్న సచివాలయం, నీటి ట్యాంకును ఇతర ప్రాంతాలకు తరలించాలని కోరారు. అలాగే మధ్యలో నిలిచిపోయిన తరగతి గదుల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల చుట్టూ విస్తరించిన గడ్డిమొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. పాఠశాల ఆవరణలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై తగిన చర్యలు తీసుకుని విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించాలని ఎంపీడీవోను కోరారు.

# రాజకీయ కక్షలతో 'శిల్పా' సేవలను ఆపలేరు

: మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

**నంద్యాల:అక్టోబర్=02 ప్రజాజ్యోతి** మహిళా బ్యాంక్ ఆధ్వర్యంలో 168 మంది లబ్ధిదారులకు 33.36 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ ఎన్నికల గెలుపోటములతో సంబంధం లేకుండా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి రాజకీయ కుట్రలను ప్రజలే గమనించాలి రాజకీయ కక్ష సాధింపులతో శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో నంద్యాల ప్రజలకు దశాబ్దాలుగా అందిస్తున్న ప్రజాసేవను ఎవ్వరూ ఆపలేరని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక శిల్పా సేవా సమితి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా 168 మంది మహిళా లబ్ధిదారులకు 33లక్షల,36 వేల రూపాయల విలువైన రుణాల చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి మాట్లాడుతూ... గత 16 సంవత్సరాలు గా నంద్యాలలోని పేదింటి మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం శిల్పా మహిళా సహకార బ్యాంక్ ద్వారా అతి తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని, స్వయం సమృద్ధి సాధించడమే తమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రాజకీయంలో గెలుపోటములు సహజమని, కుట్రలు, ఇబ్బందులు ఎదురైనా వెనకడుగు వేయకుండా శిల్పా సేవా సమితి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నందుకు గర్విస్తున్నామని అన్నారు.రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే టేక్కే మార్కెట్ యార్డ్‌లో తాము క్రమం తప్పకుండా అద్దె చెల్లిస్తున్న షాపులను కూడా ఖాళీ చేయించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "పేదలకు నిత్యావసర సరుకులను 10 శాతం తక్కువ ధరకు అందించాలనే సదుద్దేశంతో, నిబంధనల ప్రకారం నెలకు ఒక్కో దుకాణానికి 3వేలు అద్దె చెల్లిస్తూ సేవలు అందిస్తుంటే నిరంకుశంగా బయటకు నెట్టేశారన్నారు. కానీ, నీతులు చెప్పే పెద్దమనుషులు కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని రెండెకరాల స్థలాన్ని టీడీపీ పార్టీ కార్యాలయం కోసం సంవత్సరానికి కేవలం వెయ్యి రూపాయలకు లీజు చొప్పున 100 సంవత్సరాలకు తీసుకోవడం ఏ రకమైన న్యాయమో ప్రజలే ఆలోచించాలి" అని ప్రశ్నించారు.సేవా కార్యక్రమాలను మూసివేయించాలని ఎంత ఒత్తిడి తెచ్చినా, తమ నిర్ణయం ప్రకారం భవిష్యత్తులోనూ ప్రజాసేవను కొనసాగించి తీరతామని స్పష్టం చేశారు. బ్యాంక్ ద్వారా రుణాలు పొందిన ప్రతి అక్కచెల్లెమ్మలు ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.,ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, బ్యాంక్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో మహిళా ఖాతాదారులు పాల్గొన్నారు.





## వైసీపీ నాయకునికి ఘన సన్మానం



**కుక్కునూరు, ప్రజా జ్యోతి అక్టోబర్ 2:** కుక్కునూరు మండలం సీతారామనగరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బిక్కసాని వెంకట్రావ్ ను గాంధీ జయంతి సందర్భంగా ఆగ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఆ గ్రామానికి సీసీ రోడ్లు వేయించారని,అన్ని విధాలుగా సహాయం చేస్తున్నారని అందరికీ ఆదర్శంగా నిలుస్తూ ఎల్లప్పుడూ తమకు అండగా ఉంటున్న గొప్ప మనసున్న బిక్కసాని వెంకట్రావ్ ని ఈ సందర్భంగా సన్మానించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## చింతూరు డివిజన్ కేంద్రంగా చింతూరులో ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ (క్రిమినల్ ) పర్మినెంట్ మొబైల్ కోర్ట్ (సివిల్ ) ఏర్పాటు చేయాలి



**చింతూరు అక్టోబర్ 2ప్రజాజ్యోతి ప్రతినిధి పూసం రాజు** విలీన మండలాల న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చింతూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, పర్మనెంట్ మొబైల్ కోర్టు ఏర్పాటు కోసం విలీన మండలాల్లో అన్ని రాజకీయ పక్షాల తో, ఆదివాసి సంఘాలతో కూర్చొని మాట్లాడుకుని అని రాజకీయ పక్షాల వాళ్లను ఆదివాసి సంఘాలను భాగస్వాములుగా చేసి కోర్టు సాధించాలని తీర్మానించారు . దీనిలో భాగంగా శనివారం నాడు వి ఆర్ . పురం,కూనవరం మండలాలలో వివిధ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసారు ఆదివారం ఎటపాక చింతూరు మండలంలో వివిధ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయటం ఆ సమావేశం రాజకీయ పక్షాల అభిప్రాయం తీసుకోవటం ఆ అభిప్రాయాలు అన్నిటిని క్రోడీకరిస్తూ సంబంధిత అధికారులు,జిల్లా జెంట్స్ హైకోర్టు ప్యానల్ జెంట్స్ ఆంధ్రప్రదేశ్ న్యాయ శాఖ మినిస్టర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు వారి నారా చంద్రబాబునాయుడు కు వినతులు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొడాలి శ్రీనివాస్ రావు, పాల్గొని విలీన మండలాల న్యాయవాదుల సంఘానికి మద్దతు తెలుపుతూ పోరాటానికి నా పూర్తి సహకారం ఉంటుందని తెలియజేయడం జరిగిందన్నారు . అలానే రంపచోడవరం బార్ అసోసియేషన్ యొక్క సహకారం కూడా తీసుకొని ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కోరడం జరిగింది . రంపచోడవరం సీనియర్ న్యాయవాది సుక్క సంతోష్ కుమార్ పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో విలీన మండలాల న్యాయవాదుల సంఘం కన్వీనర్: ఇల్లా చిన్నారెడ్డి కో–కన్వీనర్లు ధర్మల లక్ష్మీనారాయణ,ఈసంపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఆవులూరి సత్యనారాయణ, పి నాగరాజ్ మోసం సంజీవరావు,మడివి రవితేజ, సోయం దుర్గ కామేష్, కే. రాంబాబు మల్లికార్జునరావు ప్రతాప్ ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

: మంత్రి ఫరూక్ మరియు జిల్లా కలెక్టర్ రాజకుమారి పిలుపు

సేవా మేరా యోగ్‌దాన్' లో భాగంగా టిడ్కో ఇళ్ల వద్ద ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం



**నంద్యాల :అక్టోబర్= 02 ప్రజాజ్యోతి** పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు 'సేవా మేరా యోగ్‌దాన్' కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని ఎస్.ఆర్.బి.సి కాలనీ టిడ్కో హౌసెస్ ప్రాంగణంలో భారీ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొని స్వయంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలనే సంకల్పంతో 'సేవా మేరా యోగ్‌దాన్' కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా టిడ్కో గృహ సముదాయాల పరిసరాల్లో పచ్చదనం పెంపొందించడం ద్వారా స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా స్థానికులు, అధికారులు చొరవ చూపాలని సూచించారు.జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్య నివారణకు మొక్కల పెంపకం ఎంతో కీలకమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు అధికార యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని, ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైని సబ్ కలెక్టర్ ప్రియాంక, ఆర్డిఓ విశ్వనాథ్, ఎమ్మార్వోలు శ్రీనివాసులు, శ్రీవాణి , మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ నాగభూషణం రెడ్డి, 38 వ వార్డ్ ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు, తాటికొండ మహేష్, ప్రసాద్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, టిడ్కో అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీకి వీఆర్‌ఏల వినతిపత్రం



**బనగానపల్లె:అక్టోబర్=02 ప్రజాజ్యోతి బనగానపల్లె:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నంద్యాల జిల్లా వీఆర్‌ఏలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వీఆర్‌ఏలు మాట్లాడుతూ, గ్రామస్థాయిలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. తెలంగాణ తరహాలో పే స్కేలు అమలు చేయాలని, అర్హులైన వీఆర్‌ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని, నామినీ వీఆర్‌ఏలకు న్యాయం చేయాలని, 60 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏల కుటుంబాలకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.గాంధీజీ చూపిన అహింస, సత్యాగ్రహం శాంతియుత పోరాట మార్గంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యలపై సానుకూలంగా స్పందించి, సంఘం నాయకులతో చర్చలు జరిపి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల వీఆర్‌ఏ సంఘం అధ్యక్షులు తలారి బాలుడు, కే. హరిబాబు, తలారి శ్రీనివాసులు,తలారి ప్రసాద్, తలారి మల్లేష్, తలారి మధుశంకర్, లక్ష్మీకాంత్ శర్మ, రవి, మనోహర్తదితర వీఆర్‌ఏలు పాల్గొన్నారు.
వీఆర్‌ఏల ఐక్యత వర్ధిల్లాలి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి" అని నినదించారు

## ఘనంగా లియాపి 1964 ఆవిర్భావ దినోత్సవము




**ప్రజా జ్యోతి అక్టోబర్ 2 ,** అక్టోబర్ 2 తేదీన లైఫ్ ఇన్సూరెన్స్ ఫెడరేషన్ ఏజెంట్ అసోసియేషన్ 62వ ఆవిర్భాగ దినోత్సవం మరియు జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బ్రాంచ్ కార్యాలయంలో లియాపి నాయకులు, ఎల్ఐసి ఏజెంట్లు నిర్వహించారు, ఈ సందర్భంగా లీయాపి ఏజెంట్లు సమస్యలపై రాజీ లేని పోరాటం చేసిందని ఏజెంట్లకు రావలసిన హక్కుల గురించి లీయాపి పోరాటం చేసి తమ హక్కులు సాధించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా బ్రాంచ్ ప్రెసిడెంట్ నిత్యానంద రెడ్డి, వీరభద్రుడు, కె.వి రమణారెడ్డి మాట్లాడుతూ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ ఎస్పి శ్రీనివాసచారి, ప్రెసిడెంట్ జంపాలకృష్ణారెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ జయభారత్ రెడ్డి ఏజెంట్ సమస్యలను ఎప్పటికప్పుడు పై నాయకులకు, అధికారులకు తెలిపి సమస్యల కు సమస్యను పరిష్కారం చేస్తున్నారని వారు అన్నారు. డివిజన్ నాయకులు నాయకులు కార్యక్రమంలో లియాపి1964 నాయకులు నాగ శివారెడ్డి, గంగాధరయ్య, ఇస్మాయిల్, చెన్నయ్య మాట్లాడుతూ ప్రతి ఏజెంటు సంవత్సరానికి 350 రూపాయలు చెల్లించాలని వారు కోరారు యూనియన్ అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ప్రెసిడెంట్ రాజోలు. నిత్యానంద రెడ్డి, వీరభద్రుడు, కె.వి రమణారెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సురేంద్రబాబు. ఇస్మాయిల్, గంగాధరయ్య, రాజేంద్రనాథ్,, శ్రీనివాసులు, చీర్ల చెన్నయ్య,ఈశ్వర్ రెడ్డి మల్లికార్జున. కే వెంకటేశ్వర్లు. రామలింగారెడ్డి. కొరివి శీను, రామచంద్రుడు, దుగ్గయ్యపల్లి వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి. మునయ్య, నాగ శివారెడ్డి, రఫీ ఖాన్' , బ్రాంచ్ అధికారులు బ్రాంచి, డివిజనల్, జోనల్ నాయకులు, ఏజెంట్లు, పాల్గొన్నారు

## బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి





**బనగానపల్లె:అక్టోబర్=02 ప్రజాజ్యోతి** ఈ సందర్భంగా క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు వాలీబాల్ కోర్టులోకి వెళ్లిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి క్రీడాకారులతో కలిసి సరదాగా వాలీబాల్ ఆడారు. అనంతరం టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులతో మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా స్నేహపూర్వక వాతావరణంలో ప్రశాంతంగా క్రీడా పోటీలను ఆడుకోవాలని కోరారు.బనగానపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానాన్ని త్వరలోనే పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని, అలాగే నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం పనులను కూడా పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తామని ఈ సందర్భంగా శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి హామీ ఇచ్చారు.క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, బనగానపల్లెలో క్రీడలకు మరింత ప్రోత్సాహం అందించేలా కృషి చేస్తామని తెలిపారు.

## నంద్యాల జిల్లా ఆత్మకూరు డి.ఎస్.పి రామాంజునాయకుపై చర్యలు తీసుకోవాలని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి డిమాండ్ చేశారు






**నంద్యాల:అక్టోబర్=02ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణంలో మాలమానుడు కార్యాలయంలో మాట్లాడుతూ కొత్తపల్లి మండలం లింగాపురం గ్రామానికి చెందిన సురేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అసభ్యంగా ప్రవర్తించడం సంపుతానని బెదిరించే రీతిలో బెదిరించడం అమానుషమని ఖండించారు డిఎస్పి పై తక్షణం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా డీఎస్పీపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు కేసులో న్యాయం జరగాలంటే డిఎస్పి ని విధుల నుంచి తొలగించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు బి మద్దిలేటి రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు బీఎస్పీ పార్టీ బనగానపల్లె నియోజకవర్గం అధ్యక్షులు జి చిన్నయ్య మాల మహానాడు నంద్యాల ఉపాధ్యక్షులు పలుకూరి సత్యం మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బీరోలు సుబ్బరాయుడు మాల మహనాడు బనగాన పల్లె నియోజకవర్గం అధ్యక్షుడు చెరువు పల్లె దాసరి బాబు బనగానపల్లె నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు శ్రీరాముల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

గాంధీజీ ఆశయాలను ఆచరించడమే నిజమైన నివాళి

-----కూటమి నాయకులు

పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**హోళగుంద,అక్టోబర్ 02, ప్రజా జ్యోతి న్యూస్ –** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని హోళగుంద గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ దేశ స్వాతంత్ర్య సాధన కోసం చేసిన పోరాటాన్ని, ఆయన పాటించిన సత్యం, అహింస, శాంతి మార్గాలను స్మరించుకున్నారు.గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు, అధికారులు పిలుపునిచ్చారు గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపంచాయతీ అభివృద్ధి అధికారి చెన్నయ్య సారి, ప్రత్యేక అధికారి మదన మోహన చక్రవర్తి, వి బి జి రామ్ జి ఏ పి ఓ తిమ్మారెడ్డి,అధికారులు, సిబ్బంది,టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్, టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ అబ్దుల్ సుబాన్, టిడిపి మండల కార్యదర్శి మురళి,సింగల్ విండో డైరెక్టర్ దుర్గయ్య,తిప్పేసి, పీరా,బిజెపి నాయకులు ప్రసాద్, జాంటి వీరేష్,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 10 టీవీ రిపోర్టర్ శివప్రసాద్ జన్మదిన వేడుకలు..





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు పామిడి:** గుంతకల్లు నియోజకవర్గం 10 టీవీ రిపోర్టర్ శివప్రసాద్ జన్మదిన వేడుకలను పామిడి పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, స్థానిక బీజేపీ నాయకులు, పాత్రికేయుల సమక్షంలో కేక్ కట్ చేసి శివప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. జర్నలిజం రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, పాత్రికేయులు, మిత్రులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన తెదేపా నాయకులు

**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: అక్టోబర్ 2:** సత్యసాయి జిల్లా బ్యూరో అంజి: హిందూ పురం శాసనసభ్యులు పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో హిందూపురం రూరల్ మండలం కిరికేర పంచాయతీ



బసవనపల్లి హై స్కూల్ మైదానంలో గాంధీజీ జయంతి సందర్భంగా మొక్కలు నాట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు లు వీరయ్య బాలాజీ మండలం స్పెషల్ ఆఫీసర్ ఎమ్ పీ డి ఓ పంచాయతీ సెక్రటరీ నియోజకవర్గం పరిశీలకులు నాగేశ్వర్రావు హిందూపురం మండలం టీడీపీ కన్వీనర్ హెచ్ ఎన్ రాము మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వతనారాయణ రెడ్డి వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనాహళ్లి ఆనంద్ ఐటీడీపి రామాంజి రామకృష్ణ రెడ్డి హనుమంత్ రాయడు మాజీ ఎంపీటీసీలు అంజి ఆంజనేయులు మదన్ గోపాల్ రెడ్డి రామగిరి సూరి ముజీబ్ నాగేంద్ర బాబు మధు వంశీ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## గాంధీ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన సీఆర్‌పీఎఫ్, పోలీస్ అధికారులు

**చింతూరు అక్టోబర్ 2 ప్రజాజ్యోతి ప్రతినిధి పూసం రాజు** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని చింతూరులో సీఆర్‌పీఎఫ్ డీ/42వ బెటాలియన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్



సంతోష్ కుమార్ సింగ్, ఇన్‌స్పెక్టర్ సి. అన్బుచెజియన్, చింతూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోపాలకృష్ణ, ఎస్‌హెచ్‌ఓ సంతోష్ కుమార్, సీఆర్‌పీఎఫ్ జవాన్లు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ సమతుల్యతను కాపాడటం, గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించడం, కాలుష్య నియంత్రణలో చెట్ల ప్రాముఖ్యతను వివరించారు. చెట్లు వాతావరణాన్ని శుద్ధి చేయడంతో పాటు ఆక్సిజన్‌ను అందించి జీవజాల మనుగడకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడాన్ని తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం, చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

## చెట్లునాటండి భాధ్యతగా పెంచండి!..

**ప్రకృతి,పచ్చదనం మానవాళికి ఎంతో ఉపయోగం!..**

**గాంధీ జయంతి కార్యక్రమంలో!..**

**తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్ర నరేష్ కుమార్!..**

**వరరామచంద్రాపురం,అక్టోబర్2 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**పచ్చదనం ప్రకృతి, మానవాళికి ఎంతో ఉపయోగకరంగ ఉంటుందని, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్ర నరేష్ కుమార్, స్పష్టం చేశారు. శుక్రవారం జాతి పిత మహాత్మాగాంధీ, జయంతి సందర్భంగా వడ్డి గూడెం గ్రామపంచాయతీలో జడ్పీ. హైస్కూల్, చైర్మన్ ముత్యాల సీతా మహాలక్ష్మీ, వైస్ ఛైర్మన్ మోదుగు వెంకన్న, తోకలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్క నాటడం



ఎంత అవసరమో దానిని శ్రద్ధతో పెంచడం కూడా అలవర్చుకోవాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ ఇంటిఆవరణలో లేదా ఇంటిముందరలో మొక్కనాటి పెంచాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన గాలి చెట్లతోనే సాధ్యంమని సూచించా రు. ఈ గాంధీ జయంతి సందర్భంగా, చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మండల ఎం.పీ.డీ.వో, ఇమాన్యుల్, మాజీ జడ్పి.టి.సి ముత్యాల రామారావు,ప్రకృతి ప్రేమికుడు సవలం రాజేంద్రప్రసాద్,బీరక ప్రకాష్ రావు,మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, చక్రపాణి, బింగి విష్ణు,గూటాల శ్రీను,సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 10 టీవీ రిపోర్టర్ శివప్రసాద్ జన్మదిన వేడుకలు..

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి: గుంతకల్లు నియోజకవర్గం 10 టీవీ రిపోర్టర్ శివప్రసాద్ జన్మదిన వేడుకలను పామిడి పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీజే పీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, స్థానిక బీజేపీ నాయకులు, పాత్రికే యుల సమక్షంలో కేక్ కట్ చేసి శివప్రసాద్‌కు జన్మదిన శు భాకాంక్ష లు తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌కు ఆయురారోగ్యాలు, సుఖసం తోషాలు కలగాలని ఆకాంక్షించారు.



జర్నలిజం రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, పాత్రికేయులు, మిత్రులు పాల్గొన్నారు.

## మద్దిలేటి స్వామి క్షేత్ర డిప్యూటీ కమిషనర్‌కు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

**బేతంచెర్ల, అక్టోబర్ 2(ప్రజా జ్యోతి)** కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మద్దిలేటి స్వామి క్షేత్ర డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులు స్వచ్ఛ ఆంధ్ర అవార్డును అందుకున్నారు. క్షేత్ర పరిధి లో స్వచ్ఛత, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణలో విశిష్ట ప్రతిభ కనబరిచి




నందుకు ఆయనకు ఈ పురస్కారం లభించింది. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదుగా రామాంజనేయులు అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా క్షేత్ర పరిధిలో భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ఆయన చేస్తున్న కృషిని పలువురు అధికారులు అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. శేషన్న, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# చొప్పెల్ల ఇందిరా కాలనీలో శ్రీ బాలగణపతి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నసంతర్పణ

**ఆలమూరు, అక్టోబర్ 2(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని ఇందిరా కాలనీలో విశ్వనాధుల రామారావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన శ్రీ బాలగణపతి కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించేందుకు వేలాది మంది భక్తులు, గ్రామస్తులు తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

**2021 నుంచి ఉత్సవాలు**

శ్రీ బాలగణపతి కమిటీ ఆధ్వర్యంలో 2021 సంవత్సరం నుంచి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలతో పాటు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.





ఈ ఏడాది నిర్వహిస్తున్నది ఆరో సంవత్సరం ఉత్సవాలని పేర్కొన్నారు. ఉత్సవాలు, అన్నసంతర్పణ కార్యక్రమాల నిర్వహణకు సహకరించిన దాతలు, గ్రామస్తులకు కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలగణపతి కమిటీ సభ్యులు విశ్వనాధుల సత్యనారాయణ, విశ్వనాధుల వెంకన్న, విశ్వనాధుల నాగేశ్వరావు, విశ్వనాధుల వీరభద్రరావు, విశ్వనాధుల సూరిబాబు, విశ్వనాధుల శివ, దొడ్డిపట్ల సాంబశివరావు, చిట్టంశెట్టి కోటేశ్వరరావు, వాసా నూకరాజు, గుడుపూ శ్రీను, గుగ్గిలపు పల్లయ్య, నీళ్ల ఆదినారాయణ, సిద్ధాని త్రినాధరావు, విశ్వనాధుల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టర్ ముట్టడితో కదిలిన వీఆర్‌ఏలు. నంద్యాల కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన

**నంద్యాల:అక్టోబర్=02 ప్రజాజ్వోతి నంద్యాల:** ఏపీ వీఆర్‌ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు "చలో కలెక్టర్ ముట్టడి" కార్యక్రమంలో భాగంగా గురువారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్‌ఏలు) భారీ సంఖ్యలో పాల్గొని తమ న్యాయమైన డిమాండ్ల కోసం నిరసన తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వీఆర్‌ఏలు పెద్ద సంఖ్యలో నంద్యాలకు తరలివచ్చి ఐక్యంగా తమ గళాన్ని వినిపించారు. ఎన్నో సంవత్సరాలుగా గ్రామస్థాయిలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో దశలవారీగా నిరసనలు చేపడుతున్నామని, అందులో భాగంగానే జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీగా ఆందోళన నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధాన డిమాండ్లపై నినాదాలు వీఆర్‌ఏలకు తెలంగాణ తరహాలో పే స్కేలు అమలు చేయాలని, అర్హత కలిగిన వీఆర్‌ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని, నామినీ వీఆర్‌ఏలకు న్యాయం చేయాలని, 60 ఏళ్లు పైబడిన వీఆర్‌ఏల కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అనేక పనుల్లో కీలకంగా పనిచేస్తున్న తమను ప్రభుత్వం గుర్తించి, తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. వీఆర్‌ఏల సేవలను ప్రభుత్వం గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఐక్యతతో ముందుకు ఈ సందర్భంగా వీఆర్‌ఏ నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రామ రెవెన్యూ సహాయకులందరూ ఐక్యంగా ఉంటేనే తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లగలమని అన్నారు. వ్యక్తిగతంగా కాకుండా ప్రతి వీఆర్‌ఏ సమస్యను సంఘటిత సమస్యగా భావించి ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు."ఒక్కరి సమస్య కాదు.. ప్రతి వీఆర్‌ఏ సమస్య. ఒక్కరి గొంతు కాదు.. వీఆర్‌ఏలందరి గొంతు. ఐక్యతే మన బలం.. న్యాయమే మన లక్ష్యం" అంటూ నినాదాలు చేశారు. వీఆర్‌ఏల డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించి సంఘాల ప్రతినిధులతో చర్చలు



జరిపి పరిష్కారం చూపాలని వారు కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఐక్యంగా తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని వీఆర్‌ఏలు స్పష్టం చేశారు. చలో కలెక్టర్ ముట్టడి కార్యక్రమంతో నంద్యాల జిల్లా కేంద్రంలో వీఆర్‌ఏల భారీ సమీకరణతో తమ సమస్యల తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.

# నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

**ఏఐవైఎఫ్ ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేసి ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించాలి**

**యువత భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించాలి**

**నంద్యాల:అక్టోబర్=02 ప్రజాజ్వోతి** నంద్యాల జిల్లా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు రణత్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. యుగంధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేసి, నిరుద్యోగులకు ఉద్యోగ,



ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో లక్షలాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ కోచింగ్‌లు తీసుకుంటూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఒకవైపు వయోపరిమితి పెరుగుతుండగా, మరోవైపు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. యువత విలువైన సమయాన్ని కోల్పోకుండా ఖాళీగా ఉన్న ప్రభుత్వ పోస్టులను గుర్తించి, వాటి భర్తీకి స్పష్టమైన కాలపట్టిక ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్‌ను ముందుగానే ప్రకటించి, అందులో పేర్కొన్న పోస్టులకు నిర్ణీత సమయంలో నోటిఫికేషన్లు విడుదల చేసి నియామక ప్రక్రియను పూర్తి చేయాలని యుగంధర్ కోరారు. కేవలం ప్రకటనలు చేయడం కాకుండా నియామక ప్రక్రియకు సంబంధించి స్పష్టమైన గడువులను ప్రకటించాలని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థుల వయోపరిమితి సమస్యను కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని అన్నారు. నియామకాలు ఆలస్యం కావడం వల్ల వయోపరిమితి కోల్పోతున్న అభ్యర్థులకు తగిన వెసులుబాటు కల్పించాలని కోరారు. ఇప్పటికే అనేక సంవత్సరాలుగా నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నంద్యాల జిల్లాలోనూ యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని యుగంధర్ అన్నారు. జిల్లాలో పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు, ఉపాధి కల్పించే సంస్థలను ప్రోత్సహించి స్థానిక యువతకు ఉద్యోగాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధి గురించి మాట్లాడుతున్న నేపథ్యంలో స్థానిక యువతకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో స్పష్టమైన వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నైపుణ్యాభివృద్ధి పేరుతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం మాత్రమే కాకుండా శిక్షణ పూర్తిచేసుకున్న యువతలో ఎంతమందికి వాస్తవంగా ఉద్యోగాలు లభించాయో ప్రభుత్వం వెల్లడించాలని అన్నారు. శిక్షణతో పాటు ఉద్యోగం లేదా స్థిరమైన ఉపాధి కల్పించే విధానం ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలస వెళ్తున్న యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు. స్వయం ఉపాధి ప్రారంభించాలనుకునే యువతకు బ్యాంకు రుణాలు, శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల్లో ప్రభుత్వం సమగ్ర విధానాన్ని రూపొందించి అమలు చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు. నిరుద్యోగ సమస్యను కేవలం ఎన్నికల సమయంలో హామీలకు పరిమితం చేయకుండా, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువతను ఐక్యం చేసి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. యువత హక్కుల కోసం, ఉద్యోగాలు--ఉపాధి అవకాశాల కోసం ఏఐవైఎఫ్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి నాగరాముడు ఉపాధ్యక్షులు విష్ణు ఏఐవైఎఫ్ నాయకులు ఉదయ్ లోకేష్ భాస్కర్ హరి విజయ్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల హక్కుల సాధనకై సరుబుజ్జిలి మండలంలో వినూత్న నిరసన

**సరుబుజ్జిలి, ప్రజా జ్యోతి అక్టోబర్ 2**ఙజర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తూ సారుబుజ్జిలి మండల జర్నలిస్టులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ అఫ్వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఏపీయూడబ్ల్యూజే ) మరియు ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ ఐజె యుఊపిలుపు మేరకు, గురువారం సరుబుజ్జిలి మండలం, చిన్నకాగితపల్లి గ్రామ పాఠశాల ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గాంధీ విగ్రహానికి అందించి, గాంధీజీ చూపిన అహింసా మార్గంలో తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ గిడుగు రామ్మూర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కూటికుప్పల తారకేశ్వరరావు మాట్లాడుతూ. "జర్నలిస్టులు లేని ప్రజాస్వామ్యాన్ని ఊహించలేం. రాత్రి పగలు తేడా లేకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలి. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు, సంక్షేమ నిధి వంటి మా న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి గారు వెంటనే నెరవేర్చాలి. గాంధీజీ సత్యమేవ జయతే అని చెప్పారు, మా డిమాండ్లు కూడా సత్యమైనవే, తప్పకుండా నెరవేరుతాయని నమ్ముతున్నాం" అని అన్నారు.



**ఈ కార్యక్రమంలో...**

ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ అసిరినాయుడు, కోశాధికారి అన్నం దొర, సీనియర్ సభ్యులు కూన వరహానాయుడు, సీపాన తవిటినాయుడు, సీపాన లక్ష్మణరావు, తదితర గ్రామీణ పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

## మాఊరుకి శాశ్విత రోడ్డు నిర్మాణం చేయాలి!..

గుర్రంపేట గ్రామస్తులు!..




**వరరామచంద్రాపురం, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పల్లెలు అభివృద్ధిలో భాగంగా, అభివృద్ధికి ఆమడ ధూరంలో ఉన్నాం. మా ఊరికి తాత్కాలిక రహదారి కాకుండా సి.సి,రోడ్డు ఏర్పాటు చేయాలని, గుర్రంపేట గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం,గాంధీ జయంతి సందర్భంగా పెద్దమట్టపల్లి, పంచాయతీలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పెద్దమట్టపల్లి పంచాయతీ కార్యాలయంపరిధిలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమగ్రామాల్లో నెలకొన్నసమస్యలనుఅధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామస్తులు ప్రస్తావించిన పలుసమస్యలపై పంచాయతీ సెక్రటరీ శారద,వివరాలు తెలియజేశారు.అయితే గ్రామ సభకు పంచాయతీ ప్రత్యేక అధికారి వి.ఎల్.కె,వర్మ,హాజరు కాలేకపోయారు. గుర్రంపేట గ్రామానికి సంబంధించిన సమస్యలను గ్రామసభలో ప్రస్తావించారు.గుర్రంపేట నుంచి నూతన సీ.సీ రోడ్డు నిర్మాణం ఉమ్మడివరం,వరకు చేపట్టాలని,కోరారు.అలాగే గ్రామంలో అవసరమైన ప్రాంతాల్లో సీ.సీ,రోడ్లు నిర్మించాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులు మంచి నిర్ణయాలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శారద,జి రామ్‌జీ,కె నాగేశ్వరరావు (టి.ఏ,) పంచాయతీ సిబ్బంది బుచ్చిరాజు,ప్రవీణ్,మహిళా పోలీస్ రంజిత,రాజు, రామస్వామి, శంకర్(ఎఫ్.ఏ,) బొజ్జి (ఎఫ్.ఏ,)సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య,ఉయిక రత్తయ్య, తుర్రం వెంకటనారాయణ, మీడియం సీతయ్య,కారం జయరాజు, కారం ప్రసాద్,తదితరులుపాల్గొన్నారు.

## బి సి లకు 34% రిజర్వేషన్ కల్పనకు రాజ్యాంగపరమైన, చట్టపరమైన మార్పులు అవసరం

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్కే గిరి



**హోళగుంద, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి న్యూస్ –** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు రాజ్యాంగపరమైన, చట్టపరమైన మార్పులు అవసరమని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రస్తుతం బీసీలను మరోసారి మోసం చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ.. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింద న్నారు. అయితే, బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయపరమైన అంశాలు, సుప్రీంకోర్టు నిర్దేశించిన రిజర్వేషన్ పరిమితులు తెలిసినప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు.తమ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ అంశంపై గతంలోనే హెచ్చరించారని ఎస్కే గిరి పేర్కొన్నారు. జీవో 105, 106 ద్వారా 34 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించిందని, అయితే ఆ జీవోలను హైకోర్టు కొట్టివేసిందని ఆయన తెలిపారు.బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగపరమైన, చట్టపరమైన మార్పులు అవసరమని, పార్లమెంట్‌లో తగిన బిల్లు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎస్కే గిరి అన్నారు. కేవలం జీవోలు జారీ చేయడం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని ఆయన వ్యాఖ్యానించారు.బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే వారి రిజర్వేషన్లకు చట్టపరమైన రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో బీసీలు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని ఎస్కే గిరి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్, మాజీ జడ్పీటీసీ సత్యవేణి

--కిడ్నీ సమస్యతో బాధపడుతున్న లక్ష్మికి రూ.10 వేల ఆర్థిక సాయం



**కాకినాడ జిల్లా అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం మార్కండేయ పురం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ గృహ సహాయకు రాలు లక్ష్మి కిడ్నీ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్రప్రసాద్, మాజీ జెడ్పీటీసీ పర్వత సత్యవేణి ఆమెను పరామర్శించారు. లక్ష్మి ఇంటికి వెళ్లిన వారు ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. లక్ష్మి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించిన టిడిపి నాయకులు



**గుంతకల్లు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):** గాంధీ జయంతి సందర్భం గా గుంతకల్లు పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన ఎన్నో ఉద్యమాలను, ఆయన చూపిన శాంతి, అహింసా మార్గాలను స్మరించుకున్నారు. మహనీయుడైన గాంధీజీ నడిచిన బాటలోనే నేటి తరం కూడా నడవాల ని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ స్వార్థం లేకుండా దేశాభివృద్ధికి, సమాజ సేవకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



**నందవరం, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి ):** ముగతి గ్రామంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయనగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం ఎంపీడీవో పుల్లయ్య, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడు, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి ముగతి భార్గవ్ యాదవ్,సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం శుక్రవారం చుట్టారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ,ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ముగతి గ్రామ గొర్రెల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, టిడిపి గ్రామ అధ్యక్షులు నర్సింహులు, మాజీ ఉపసర్పంచ్ తాయన్న, స్కూల్ చైర్మన్ లక్ష్మన్న, చాకలి రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ కడుబూరి, నరసింహులు, దమ్మిడి సోమేశు, అర్జున్ యాదవ్, రమేష్,అధికారులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వివేకానంద పబ్లిక్ స్కూల్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





**కళ్యాణదుర్గం ప్రతినిధి : అక్టోబర్: 2( ప్రజా జ్యోతి) న్యూస్** నేడు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి జయంతిని పురస్కరించుకొని కళ్యాణదుర్గంలో శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్ నందు గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు గాంధీజీ జీవిత విశేషాలు,సత్యం, అహింస,శాంతి, క్రమశిక్షణ వంటి ఆయన ఆశయాలను వివరించారు.అదే విధంగా నిన్నటి రోజున అనగా 01-10-2026 అనంతపు రంలో నృత్య క్రీడా ఆధ్వర్యంలో ఆర్డిటి స్టేడియంలో నిర్వహిం చిన,జిల్లా స్థాయి డాన్స్ పోటీ కార్యక్రమంలో శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్,కళ్యాణదుర్గం విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ పోటీలలో మొత్తం 32 పాఠశాలలు పాల్గొనగా,పంజాబీ సాంగ్ (ఫ్రీస్టైల్) విభాగంలో శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించి,రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.32 పాఠశాలల మధ్య జరిగిన పోటీలో ప్రథమ స్థానాన్ని సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ సురేంద్ర రెడ్డి గారు,జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా డాన్స్‌స్పోర్ట్ కార్యదర్శి శ్రీ మురళీకృష్ణ గారు పాల్గొన్నారు.విద్యార్థులకు డాన్స్ మాస్టర్ శ్రీ తిరుపాల్ మాస్టర్ శిక్షణఅందించారు. విద్యార్థుల అద్భుతమైన నృత్య ప్రదర్శనకు గుర్తింపుగా ప్రథమ బహుమతి లభించడం వారి కృషి, ప్రతిభకు నిదర్శనమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి.కె. సునీత సంగప్ప,అకాడమిక్ డైరెక్టర్స్ శ్రీ కె.సంగప్ప గారు,కె. నరసింహాచారి గారు,ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. గంగాధర గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని,డాన్స్‌స్పోర్ట్ పోటీలలో ప్రథమ స్థానాన్ని సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు కళలు,క్రీడలు,నృత్యం మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించేలా శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్ నిరంతరం ప్రోత్సహిస్తుందని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం




**ఆలూరు టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి**

**ఆలూరు టీడీపీ కార్యాలయంలో**

**గ్రీవెన్స్ (ప్రజా దర్బార్) కార్యక్రమం**

**ఆలూరు, హోళగుంద, అక్టోబర్ 02,ప్రజా జ్యోతి న్యూస్ –** ఆలూరు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ (ప్రజా దర్బార్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి వైకుంఠం జ్యోతి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ప్రజలు తమకు ఎదురవుతున్న వివిధ సమస్యలను వివరించి, వాటి పరిష్కారం కోసం వినతిపత్రాలను సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను వైకుంఠం జ్యోతి వివరాలను తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపించడమే ప్రజా దర్బార్ ప్రధాన ఉద్దేశ్యమని వైకుంఠం జ్యోతి తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా ప్రజలకు అండగా నిలుస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రాయలసీమకు మహోదయం... "పూర్వోదయం"తో లక్ష కోట్ల అభివృద్ధి ప్రణాళిక

పూర్వోదయంతో రాయలసీమకు కొత్త వెలుగు రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రణాళికతో అభివృద్ధికి బాటలు..

10 జిల్లాలు, 201 క్లస్టర్లు, 5,869 గ్రామాలకు ప్రయోజనం

మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్--ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన

కార్యక్రమాన్ని వీక్షించిన హోళగుంద అధికారులు, కూటమి నాయకులు, రైతులు





**హోళగుంద, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి న్యూస్–** రాయలసీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పూర్వోదయం' పథకం ద్వారా వ్యవసాయ, ఉద్యాన రంగాలకు నూతన సాంకేతికతను అనుసంధానం చేసి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా కీలక అడుగులు వేస్తోంది. మూడు దశల్లో అమలు చేయనున్న ఈ ప్రణాళికలో ప్రభుత్వ నిధులు రూ.40,352 కోట్లు, ప్రైవేటు రంగం నుంచి సుమారు రూ.60 వేల కోట్ల పెట్టుబడులు సమీకరించి మొత్తం సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమం ద్వారా 8 రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, మార్కాపురం ప్రాంతాల్లోని 10 జిల్లాలు, 201 క్లస్టర్లు, 5,869 గ్రామాలకు ప్రయోజనం చేకూరేలా కార్యాచరణ రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఉద్యాన పంటలకు ప్రోత్సాహం, మార్కెటింగ్ అవకాశాల విస్తరణ లక్ష్యంగా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు.ఇందులో భాగంగా శుక్రవారం మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్--ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని హోళగుంద మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అధికారులు, కూటమి నాయకులు, రైతులు ప్రత్యక్షంగా వీక్షించారు.

**రైతు ఆదాయమే లక్ష్యంగా సాంకేతికతకు పెద్దపీట ----హోళగుంద ఏఓ ఆనంద్ లోక్ దళ్**

మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్, టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం పూర్వోదయం పథకం ఉద్దేశాలు, రాయలసీమలో వ్యవసాయ--ఉద్యాన రంగాల అభివృద్ధికి ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను రైతులకు, ప్రజాప్రతినిధులకు వివరించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దారు లక్ష్మీరాజు,డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్, ఎంపీడీవో సయ్యద్ ఉమర్, ఎస్ఐ దిలీప్ కుమార్, విబిజీ రాంజీ ఏపీవో తిమ్మారెడ్డి,బీజేపీ, జనసేన నాయకులు, టీడీపీ నాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. రాయలసీమ లో వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరించి, రైతులకు మెరుగైన ఆదాయ అవకాశాలు కల్పించడంతో పాటు ఉద్యాన పంటలకు అంతర్జాతీయ స్థాయి మార్కెటింగ్ అవకాశాలను కల్పించడమే పూర్వోదయం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు వ్యవసాయ రంగానికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.

## ఘనంగా కే.ఈ. కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు

శాలువా, పూలమాలతో సత్కరించిన గోవింద్ గౌడ్



మాజీ ఉపముఖ్యమంత్రి, టీడీపీ సీనియర్ నేత కే.ఈ. కృష్ణమూర్తి 88వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈడిగ గోవింద్ గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈడిగ గోవింద్ గౌడ్ మాట్లాడుతూ.. కే.ఈ. కృష్ణమూర్తి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆయన ఆశీస్సులు ఎల్లప్పుడూ తమపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఎస్. పంపాపతి, యరిస్వామి, టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షులు ముల్లా మోయిన్, బుడగజంగాల రామాంజిని, కనయ్య తదితరులు పాల్గొని కే.ఈ. కృష్ణమూర్తికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కొడవలిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలునక్కా బద్రి ఆధ్వర్యంలో ఘన నివాళులు

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకుడు నక్కా భద్రి ముఖ్య అతిథిగా విచ్చేసి, గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేకంగా గ్రామసభను కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నక్కా బద్రి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ సత్యం, అహింసా మార్గాలను ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపించారని కొనియాడారు. ఆయన చూపిన మార్గం నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సత్యం, అహింస, శాంతి మార్గాల్లో పయనించాలని పిలుపునిచ్చారు.అనంతరం జరిగిన



గ్రామసభలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని స్పష్టం చేశారు. గ్రామ సమస్యలను గ్రామసభల ద్వారా చర్చించుకుని, సమష్టిగా పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొడవలి గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో



పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, జనసేన పార్టీ నాయకులు, కూటమి నాయకులు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

# చౌప్పెల్ల గ్రామ సభలో ప్రజా సమస్యలపై విస్తృత చర్చ,కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు

**ఆలమూరు, అక్టోబర్ 2(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో గ్రామాభివృద్ధి, మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్ తదితర ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. గ్రామ పంచాయతీ సెక్రటరీ పాలంగి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు కూటమి నాయకులు,గ్రామస్థులు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖలకు చెందిన సిబ్బంది హాజరయ్యారు.

**అధికారుల గైర్హాజరుపై ప్రశ్నలు**

గ్రామ సభకు కొన్ని శాఖలకు చెందిన అధికారులు హాజరు కాకపోవడంపై టీడీపీ సీనియర్ నాయకుడు నైనాల శ్రీరామచంద్రమూర్తి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలను గ్రామస్థులు సభలో ప్రస్తావిస్తే వాటికి సమాధానం చెప్పేది ఎవరని ఆయన ప్రశ్నించారు. గ్రామ సభకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీని కోరారు.

**రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు**

జనసేన ఆలమూరు మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గం ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ల సహకారంతో చొప్పెల్ల గ్రామంలో సుమారు రూ.3 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేసిందని తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

**పంచాయతీ ఖర్చులపై వివరాలు ఇవ్వాలి.**

చొప్పెల్ల పీఏసీఎస్ డైరెక్టర్, బీజేపీ జిల్లా కమిటీ సభ్యుడు నాగిరెడ్డి స్వామి మాట్లాడుతూ పంచాయతీలో జరుగుతున్న పనులకు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ వాటికి సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. పంచాయతీకి వచ్చిన నిధులు, వాటి ఖర్చులపై ప్రజలకు స్పష్టమైన వివరాలు ఇవ్వాలని పంచాయతీ సెక్రటరీని కోరారు.

**ఆసుపత్రిలో సిబ్బంది కొరత.. మరో ట్రాన్స్‌ఫార్మర్ అవసరం.**

బీజేపీ ఆలమూరు మండల అధ్యక్షుడు సుంకర శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుల కొరత ఉందని, షుగర్ పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్ టెక్నీషియన్ లేరని అన్నారు. గ్రామంలో శివాలయం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై అధిక భారం ఉన్నందున మరో ట్రాన్స్‌ఫార్మర్



ఏర్పాటు చేయాలని గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చారు.

**ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి.**

టీడీపీ చొప్పెల్ల గ్రామ యూనిట్ కన్వీనర్ బళ్ల హరికృష్ణ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమన్నారు. గ్రామ సభను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ ప్రాంతంలోని ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకుడు ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ పంచాయతీలో జరిగిన అక్రమాలపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలను గ్రామ సభకు తెలియజేయాలని పంచాయతీ సెక్రటరీని కోరారు.

**సీసీ రోడ్లు, పెన్షన్లపై హామీ**

డీసీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి మాట్లాడుతూ శెట్టిబలిజిపేట రామాలయం వీధి, తూర్పు వీధిలో సుంకర వీర్రాజు వారి ఇంటి వద్ద సీసీ రోడ్లు వేయవల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకెళ్లి వీలైనంత తొందరగా అక్కడ సిసి రోడ్డులు వేయిస్తామని తెలిపారు.మన గ్రామంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, ఒంటరి మహిళల పెన్షన్లు అర్హత ఉన్న వారందరికీ వీలైనంత త్వరగా పెన్షన్లు మంజూరవుతున్నాయని ఆయన తెలిపారు.

**తుపాకుల గూడెం రోడ్డు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు**

తుపాకుల గూడెం ప్రాంతంలోని సీసీ రోడ్డును ఎత్తు చేయడంతో పాటు డ్రైనేజీ సౌకర్యం నిర్మాణం చేయడానికి గ్రామంలోని కూటమి నాయకులు అందరు కృషి చేస్తున్నారని గ్రామ సభకు నాయకులు తెలియజేసారు. ఎస్సీ పేటలో చెత్త పేరుకుపోకుండా పంచాయతీ చెత్త ట్రాక్టర్ ద్వారా ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలని నాయకులు పంచాయతీ సెక్రటరీ కి సూచించారు.అలాగే గరువు గొయ్య, పాము గొయ్య ప్రాంతాల్లో ఉన్న తూటికాడను తొలగించేందుకు పంచాయతీ అధికారులు చర్యలు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. బాల్యవివాహాలను అరికట్టాలి పంచాయతీ సెక్రటరీ



పాలంగి రాజు మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. జనన, మరణ నమోదులు రెండు సంవత్సరాలు దాటిన తర్వాత చేయాల్సి వస్తే ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ద్వారా ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుందని వివరించారు. పంచాయతీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల వివరాలను గ్రామ సభకు సెక్రటరీ వెల్లడించారు.

**మెయిన్ రోడ్డు విస్తరణకు డిమాండ్**

గ్రామస్తుడు ఆళ్ల దుర్గారావు మాట్లాడుతూ గ్రామంలోని మెయిన్ రోడ్డు ఇరుకుగా ఉండటంతో భారీ వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రోడ్డు విస్తరణ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చారు.

**తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి**

గ్రామంలో తాగునీటి సరఫరా మెరుగుపరచడం, అంతర్గత రహదారుల మరమ్మతులు చేపట్టడం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం, పారిశుధ్య నిర్వహణను పటిష్టం చేయడం వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని గ్రామస్థులు కోరారు.గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజల అభిప్రాయాలను అధికారులు నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. గ్రామ పారిశుధ్యాన్ని కాపాడటంలో ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని అధికారులు సూచించారు.గ్రామ సభలో ప్రస్తావించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని పంచాయతీ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సకుమళ్ల రాముడు, దంగేటి పెద సత్యనారాయణ, జాంపోలు నాగేశ్వరరావు, మద్ది సతీష్, వెన్నా భీమశంకరం, సోము శ్రీనివాస్, కాకిలేటి కృష్ణమూర్తి, నాగిరెడ్డి మహేష్, గుత్తుల ఆంజనేయులు, గుత్తుల శ్రీనివాస్, సోము గంగాధరం, ఆకుల రాజు, తణుకు రాజు, సుంకర రాజు, దూడల రాజు, సుంకర దేవ, తోటకూర ఏసు తదితర కూటమి నాయకులు, గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్లు, గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎబి ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమన్ని ప్రారంభించిన తుష్టి జోగారావు

**60 నిరుపేద కుటుంబాలకు అన్నదానం మరియు చిన్నారులకు బిస్కెట్ల వితరణ.....**

**భద్రాచలం ప్రవేట్ ఆసుపత్రిలో డయాలసిస్ తో బాధపడుతున్న వ్యక్తికి 3000 రూపాయలు ఆర్థిక సాయం......**

**కష్టాల్లో ఉన్న ప్రతి పేదవాడి గుండె చప్పుడు ఏబి ఫౌండేషన్ కావాలి.....ఫౌండేషన్ చైర్మన్ కుంజా అనిల్**







**కూనవరం, అక్టోబర్02( ప్రజా జ్యోతి )** పోలవరం జిల్లా కూనవరం మండలం ఏబి ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ చైర్మన్ కుంజా అనిల్ ఆధ్వర్యంలో కోతులు గుట్ట ఐటీడీఏ ఫామ్ లో నివాసముంటున్న సుమారు 60 కొండారెడ్డి నిరుపేద కుటుంబాలకు భోజనాలు మరియు చిన్నారులకు బిస్కెట్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగిందని అన్నారు. భద్రాచలం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో డయాలసిస్ వైద్యం చేయించుకుంటున్న చినార్కూర్ గ్రామానికి చెందిన పాయం పాపారావు కి అత్యవసర వైద్య ఖర్చుల నిమిత్తం 3000 రూపాయలు మరియు కుటుంబ సభ్యులకు భోజనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఏ రోజు ఏ అవసరం వచ్చిన మీ వెంట చిన్న సహాయం చేయడానికి ఏబి ఫౌండేషన్ ఎప్పుడు మీ ముందు ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలు లేకుండా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఏబి ఫౌండేషన్ తమ వెంట ఉంటుందని, కడుపు నిండిన వారికి కష్టం విలువ తెలియదు ఆకలి వేసిన వాడికి అన్నం విలువ తెలుస్తుంది. అన్న నానుడి లాగా మేము చేసే సహాయం చిన్నదైనా మీకు మీ కష్టానికి తోడ్పాటును ఇస్తే చాలు అనే ముఖ్య ఉద్దేశంతోనే ఈ సంస్థ ప్రారంభించడం జరిగిందని కుంజా.అనిల్ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన తుష్టి జోగారావు మాట్లాడుతూ సంస్థ చేస్తున్నటువంటి కార్యక్రమాలు మునుముందు మంచి గుర్తింపు తీసుకురావాలని నేడు ప్రారంభమైన ఈ సంస్థ రానున్న కాలంలో అత్యున్న శిఖరాలను అధిరోహించాలని ఈ సంస్థకు మునుముందు మంచి సాకారాలు అంది పెద్ద స్థాయికి ఎదగాలని మీరు చేసే సహాయాలు నిజమైన నిరుపేద ప్రజలకు అందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ చైర్మన్ సోడే ముత్తయ్య అధ్యక్షులు మచ్చ వినయ్ ప్రసాద్ ఉపాధ్యక్షులు కె కిరణ్ బాబు, సంస్థ సభ్యులు తోడం వినోద్, ప్రజలు భూమిరెడ్డి తమ్మిరెడ్డి ముక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు....

## మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గంట నరహరి



**గుంతకల్లు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):** శుక్రవారం గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వై వెంకట రామి రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికారి ప్రతినిధి గంటా నరహరి మరియు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జింకల రామాంజనేయులు మరియు గుంతకల్లు పట్టణ వైయస్ఆర్సీపీ ఉపాధ్యక్షుడు ఎస్. నవీన్ కుమార్ 4 వార్డ్ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మరియు నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

## ఆపరేషన్ త్రిశూల్‌పై అవగాహన కల్పించిన ఎస్సై లక్ష్మీకాంతం

**--నైపుణ్య కళాశాల ఫ్రెషర్స్ డేకు ముఖ్య అతిథిగా ఎస్సై లక్ష్మీకాంతం**



**కాకినాడ జిల్లా అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**ప్రత్తిపాడులోని సరయు ఫంక్షన్ హాల్‌లో నైపుణ్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపరేషన్ త్రిశూల్ గురించి విద్యార్థులకు వివరించారు.మహిళల భద్రత, రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.

## చొప్పెల్ల సెంటర్ లో డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు.



**ఆలమూరు, అక్టోబర్ 2(ప్రజాజ్యోతి):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ సెంటర్‌లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి ఆధ్వర్యం వహించారు.ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి మెర్ల గోపాలస్వామి, టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి అందించిన సేవలను, అహింసా సిద్ధాంతాన్ని, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బళ్ల హరికృష్ణ,సకుమళ్ల రాముడు,మద్ది సతీష్,వెన్నా భీమశంకరం,కాకిలేటి కృష్ణమూర్తి,సుంకర మురళీ,ఏసులంక గోపాల కృష్ణ,గుత్తుల ఆంజనేయులు,గుత్తుల శ్రీనివాస్, ఆకుల రాజు,మద్దిరెడ్డి సత్యనారాయణ,తణుకు రాజు, సుంకర రాజు, దూడల రాజు, సుంకర దేవ,తోటకూర ఏసు,తోరాటి సూరిబాబు,గ్రామస్థులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

## ఏరిగేరి గ్రామ పంచాయతీ నందు ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు మరియు గ్రామ సభ నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర రెడ్డి





**కౌతాళం,అక్టోబర్ 02 ప్రజాజ్యోతి** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఏరిగేరి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు అనంతరం పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డిమాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం,సత్యం, గ్రామ స్వరాజ్యం వంటి విలువలను సమాజానికి అందించారని గుర్తుచేశారు.దేశ సేవకు అంకితమై, నిజాయితీ, నిరాడంబరత, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.గాంధీజీ చూపిన అహింసా మార్గం,అయన బోధించిన దేశభక్తి,కర్తవ్యనిష్ఠలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, పరిశుభ్రత, సేవాభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛత, సామాజిక బాధ్యత, ప్రజాసేవపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డి టిడిపి గ్రామ అధ్యక్షులు హోటల్ బసవ, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసీ వీరేష్, జడ్పీ హైస్కూల్ ఎస్ఎంసి చైర్మన్ రామయ్య మరియు కూటమి నాయకులు,గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బంది,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్,ఆశా వర్కలు, అంగన్వాడీ సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్లు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేటలో విస్తృతంగా'విజిబుల్ పోలీసింగ్'





## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు: సీఐ వి. వినోద్ బాబు గారు

**పాయకరావుపేట:**పాయకరావుపేట పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) వి. వినోద్ బాబు గారు ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. మెయిన్ రోడ్డు పరిధిలో పోలీస్ సిబ్బందితో కలిసి సీఐ ప్రత్యేకంగా 'విజిబుల్ పోలీసింగ్' మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విధులను స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మెయిన్ రోడ్డు మీదుగా రాకపోకలు సాగిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే నిబంధనను ఉల్లంఘించిన వారిపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం చలానాలు విధించి, జరిమానాలు వేశారు. సరైన ధ్రువపత్రాలు (లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్) లేని వాహనదారులకు హెచ్చరికలు జారీ చేశారు.ఈ సందర్భంగా సీఐ వి. వినోద్ బాబు గారు మాట్లాడుతూ... "రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రాణాలు కాపాడుకోవడానికి హెల్మెట్ ఎంతో ముఖ్యం. హెల్మెట్ ధరించడం కేవలం చలానాల నుంచి తప్పించుకోవడానికి మాత్రమే కాదు, అది కుటుంబ భద్రతకు రక్షణ కవచం లాంటిది. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతాయుతంగా పాటించి పోలీసు శాఖకు సహకరించాలి. మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మితిమీరిన వేగంతో వెళ్లే వారిపై కఠిన చర్యలు తప్పవు," అని స్పష్టం చేశారు.ప్రజలకు రక్షణ భావాన్ని పెంపొందించేందుకు మరియు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పట్టణంలో నిరంతరం విజిబుల్ పోలీసింగ్ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీలలో సీఐతో పాటు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతదేశ ఎన్నికల ప్రధాన జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదివి కి రాజీనామా చేయాలి



**గుంతకల్లు ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** పౌర హక్కును కాలరాసి మన దేశంలో 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించిన భారతదేశ ఎన్నికల ప్రధాన జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదివి కి రాజీనామా చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బి గోవిందు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక మెయిన్ రోడ్ లో గాంధీ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ వ్యవహరించారు. సిపిఐ పార్టీ, సిపిఐ న్యూ డెమోక్రసీ పార్టీ, వైయస్సార్సీపీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని మెయిన్ రోడ్ గాంధీ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బి గోవిందు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి మహేష్, వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులు ఖలీల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆలం నవాజ్, న్యూ డెమోక్రసీ నాయకులు తుర్కపల్లి రామాంజనేయులు మాట్లాడుతూఎన్నికల సంఘం స్వతంత్రతను, విశ్వసనీయతను దెబ్బతీసి. పౌర హక్కును కాలరాసి మనదేశంలో 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించిన భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, ఓటర్ల జాబితా నుంచి అన్యాయం గా తొలగింపునకు గురైన వారందరికీ ఓటు హక్కును పునరుద్ధరించాలని కోరారు. ఇసిఐ స్వతంత్ర, ప్రజాస్వా మ్య యుత పనితీరు ను పునరుద్ధరించాలని, ఎన్నికల కమిషనర్ల నియామకానికి ఉన్న ప్రస్తుత వ్యవస్థను తొలగించాలని, ప్రధాన మంత్రి, ప్రతిపక్ష నాయకు డు, భారత ప్రధాన న్యాయ మూర్తితో కూడిన సుప్రీం కోర్టు ప్రతిపాదించిన ఎంపిక కమిటీ ఆధారిత యంత్రాం గాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటి కైనా ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడు తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర ఏఐటియుసి మండల అధ్యక్షుడు కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, ఈశ్వరయ్య, టి. సురేష్ ఆటో యూనియన్ నాయకులు అంజి, సూరి, నారాయణ, నరేష్, కిరణ్ సిపిఐ నాయకులు ఉమర్ భాష , గురు గడ్డం భాష, నాగరాజ్ యూనియన్ నాయకులు ట్రాన్స్పోర్ట్ హమాలి యూనియన్ నాయకులు, వైఎస్ఆర్సిపి యూత్ వింగ్ నియోజక వర్గం అధ్యక్షులు అబ్దుల్ భాషిత్, బీసీ సెల్ నియోజక వర్గ అధ్యక్షులు రంగనాయ కులు రైతుల నియోజకవ ర్గం బాబురావు, ఆర్ డి జి భాష ,జాన్, కేశవ్, కు వెంకట్, ఐఎఫ్టియు నాయకులు రాందాస్ పిడిఎస్ నాయకులు వినోద్ అఖిల్ చిన్ని పన్యూ డెమోక్రసీ నాయకులు నారాయణ, భాష, కాంగ్రెస్ పార్టీ నాయకులు నబి రసూల్, ఖాదర్ గోపాల్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు

- పొందూరు ఖాదీకి మరింత ప్రోత్సాహం అవసరంచేనేత రంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అందాలి..
- భవిష్యత్ తరాలు సైతం చేనేత వృత్తివైపు వచ్చేలా చర్యలు తీసుకోవాలి ఎ.ఎఫ్. కె. కె సంఘ అధ్యక్షులు గుంటుకు కామేశ్వర ప్రసాద్






**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పొందూరు ఖాదీ, చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో జాతిపిత మహాత్మాగాంధీజీ ఆలోచనలు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయని ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మిక అభివృద్ధి సంఘం అధ్యక్షులు గుంటుకు కామేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. గాంధీజీ 150వ జయంతి వేడుకలను శ్రీకాకుళం జిల్లా పొందూరు మండల కేంద్రంలోని ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మిక అభివృద్ధి సంఘం ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా టక్లీపై దారం తీయడంతో పాటు చరఖాపై దారం వడికారు. ఖాదీ వస్త్రాల ప్రాధాన్యతను, స్వయం ఉపాధి ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.

**ఖాదీ అంటే వస్త్రం మాత్రమే కాదు.. స్వావలంబనకు ప్రతీక**

ఈ సందర్భంగా ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మిక అభివృద్ధి సంఘం అధ్యక్షులు గుంటుకు కామేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వదేశీ మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఖాదీ కేవలం ఒక వస్త్రం కాదని, గాంధీజీ ఆలోచనలు, స్వావలంబన, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రతీక అని పేర్కొన్నారు.పొందూరు ఖాదీకి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడ తయారయ్యే ఖాదీ వస్త్రాలు నాణ్యత, మన్నిక, సహజత్వానికి ప్రసిద్ధి చెందాయని తెలిపారు. స్థానిక కళాకారులు, చేనేత కార్మికులు తరతరాలుగా అనుసరిస్తున్న సంప్రదాయ పద్ధతుల్లో పొందూరు ఖాదీని తయారు చేస్తున్నారని చెప్పారు.

**చేనేత కార్మికులకు చేయూత అందించాలి**

పొందూరు ఖాదీకి ప్రజలు మరింత ఆదరణ అందించాలని కామేశ్వర ప్రసాద్ కోరారు. ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా స్థానిక చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించినట్లవుతుందని అన్నారు.చేనేత రంగం అనేక కుటుంబాలకు జీవనాధారంగా ఉన్నప్పటికీ, పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులు, మార్కెట్లో పోటీ, ఆధునిక వస్త్రాల ప్రభావం వంటి కారణాలతో సంప్రదాయ చేనేత వృత్తి సవాళ్లను ఎదుర్కొంటోందని తెలిపారు. చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి, మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ, ఆర్థిక ప్రోత్సాహం అందాల్సిన అవసరం ఉందన్నారు.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలి**

ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మిక అభివృద్ధి సంఘం అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత సహకారం అందించాలని ఆయన కోరారు. పొందూరు ఖాదీకి ఉన్న ప్రత్యేకతను గుర్తించి చేనేత రంగానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్ తరాలకు చేనేతను అందించాలి చేనేత వృత్తి మనుగడ కోల్పోకుండా భవిష్యత్ తరాలు కూడా ఈ రంగంలోకి వచ్చేలా ప్రభుత్వాలు, చేనేత సంఘాలు, ప్రజలు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు చేనేతలో ఆధునిక డిజైన్లు, సాంకేతిక పరిజ్ఞానం, ఉపాధి అవకాశాలపై శిక్షణ అందిస్తే సంప్రదాయ వృత్తిని ఆధునిక అవసరాలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**గుంతకల్లు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి ని పురస్కరించుకుని గుంతకల్లు మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి తమ సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ మన ఇంటిని మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అని ప్రజలకి నాలుగు బిన్ ల యొక్క అవగాహన, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ గురించి స్టూడెంట్స్ కు అవగాహన కల్పించాలని ప్లాస్టిక్ కవర్లు వాడకుండా పట్టణ ప్రజలకు నిత్యం అవగాహన కల్పిం చాలని మరియు ఇంటి నందు హోం కంపోస్టింగ్ చేయాలని సూచించారు. అనంతరం ఎస్ ఎస్ ఎస్ ప్లేడ్జ్, మరియు ప్రతిజ్ఞ నిర్వహించి గాంధీ చౌక్ నందు ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ ఇంతియాజ్, రెవెన్యూ ఆఫీసర్ జయరాం, టిపిఆర్ఓ మోహన్, మరియు మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సానిటరీ వార్డ్ సచివాలయ సెక్రెటరీస్ పాల్గొన్నారు.



## పామిడిలో ప్రధాని మోదీ జన్మదిన రక్తదాన శిబిరం ఘనం: భారీగా తరలివచ్చిన యువత

**గుంతకల్లు నియోజకవర్గం పరిధిలో సేవా కార్యక్రమాలు**

**బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహణ**



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు పామిడి, అక్టోబర్ 02:** భారత దేశ గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశవ్యాప్త సేవా పక్షోత్సవాల్లో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం, పామిడి మండల కేంద్రంలో భారీ రక్తదాన శిబిరం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి స్థానిక ప్రజలు, యువత నుండి విశేష స్పందన లభించింది. ఆపదలో ఉన్న తోటి ప్రాణాలను కాపాడటమే పరమావధిగా స్థానిక యువతీ యువకులు, పార్టీ శ్రేణులు ఈ శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. "సేవయే సంకల్పం" అన్న ప్రధాని మోదీ పిలుపును స్ఫూర్తిగా తీసుకుని, సమాజ శ్రేయస్సు కోసం నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఓబీసీ మోర్చా ప్రతినిధులు తెలిపారు. ప్రాణదాతలుగా నిలిచిన రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసి, వారి సామాజిక దృక్పథాన్ని స్థానిక బీజేపీ సీనియర్ నాయకులు ప్రత్యేకంగా కొనియాడారు.ఈ రక్తదాన శిబిరంలో జిల్లా అధ్యక్షుడు కొనగొండ్ల రాజేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య , ఓబీసీ మోర్చా ఏటీపీ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర , ఓబీసీ మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ మనోజ్ ,మండల అధ్యక్షుడు అంజి నాయక్,మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పూజారి లక్ష్మీదేవి, సీనియర్ నాయకులు మల్లికార్జున ఆచారి, సుందరయ్య, కుమారస్వామి, రామనరేష్, యువనాయకులు రాజశేఖర్ గౌడ్, పవన్, నరేష్ యాదవ్,చంద్ర, నాగేంద్ర పాల్గొన్నారు.

## గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డి.సి.హెచ్.ఎస్ వెంకట్రావు కి సిపిఎం వినతి




**గుంతకల్లు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అనంతపురం జిల్లా వైద్యాధికారి డి.సి. హెచ్.ఎస్ వెంకట్రావు కి సిపిఎం నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకే నాగరాజు మాట్లాడుతూ గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి నందు ఈ ఎన్ టి, కార్డియాలజిస్ట్, న్యూరో డాక్టర్లను వెంటనే నియామించాలని, ఎక్సరే తీసే వారిని డిప్యూటేషన్ పై పంపించిన వారిని వెంటనే తీసుకురావాలి, స్టాఫ్ ను పెంచాలి, అంబులెన్సును రీపెరి చేయించాలి. ల్యాబ్ టెక్నిషన్స్ స్టాఫ్ ను పెంచాలి, సిటిస్కాన్ ను ఏర్పాటు చెయ్యాలి స్టాఫ్ నర్సుల సంఖ్యను పెంచాలి. పారిశుద్ధ కార్మికుల సంఖ్య ను పెంచాలి, పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి కనీసవేతనాలు అమలు చెయ్యాలి, ఎఫ్ఎన్ఓ,, ఎంఎన్ఓ లసంఖ్యను పెంచాలి, మందుల కొరత లేకుండా చూడాలి, రాత్రి సమయంలో గైనకాలజిస్ట్ డాక్టరు తప్పనిసరిగా విధుల్లో ఉండేలా చూడాల ని.. జిల్లా వైద్యాధికారి ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు సూరి, ప్రజా సంఘాల నాయకులు తిమ్మప్ప, డానియల్, జాషువా. తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ గ్రామ(సచివాలయ) ఉద్యోగుల వినూత్న నిరసన గాంధీ విగ్రహానికి వినతి పత్రం

**సచివాల వ్యవస్థకు 7 ఏళ్లు**



**తాళ్లపూడి, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి న్యూస్** రాష్ట్ర స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగుల ఐక్య వేదిక పిలుపు మేరకు తాళ్లపూడి మండలంలో సచివాలయ ఉద్యోగులు వినూత్న నిరసన చేపట్టారు.జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పడి 7 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా 'మహాత్మాకు మా విన్నపం' కార్యక్రమానికి పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం ప్రక్కిలంక పంచాయతీలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రాన్ని ఉంచారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

## దుకాణదారులు రోడ్డుపై చెత్త వేస్తే జరిమాన తప్పదు మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి




**గుంతకల్లు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని దుకాణదారులు తమ దుకాణాల వద్ద రోడ్డులో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి దుకాణదారులకు తెలియజేశారు. శుక్రవారం గుంతకల్లు పురపాలక సంఘం సింగిల్ యూస్ ప్లాస్టిక్ స్పెషల్ రైడ్ లో భాగంగా బస్టాండ్ ఏరియా నుండి ఆలూరు రోడ్ వరకు రోడ్ కు ఇరువైపుల ఉన్న దుకాణాలను మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ దేవి పరిశీలించారు. దుకణాల నందు బయట ఎలాంటి చెత్త ను పారవేయకుండా డస్ట్ బిన్స్ ఉంచుకొని అందులోనే వెస్టేజ్ ను వేసి అనంతరం మున్సిపల్ సిబ్బందికు అందజేయాలని సూచించింది. కొన్ని దుకాణాల నిర్వాహకులకు పరిశుభ్రత పాటించకపోవ డంతో మున్సిపల్ కమిషనర్ రూ:500/- జరిమా నా విధించారు. ఇకపై ఎవరైనా డస్ట్ బిన్ ఉంచుకోకుండా రోడ్ల పై చెత్తను పారవేస్తే అలాంటి వారికి ఐదు వేళ వరకు జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ దేవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ భాషా, రవి మరియు మేస్త్రీలు పాల్గొన్నారు.

## గుంటూరి పెద్దిరాజును అభినందించిన మండల వైసీపీ నాయకులు.



**పోదూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 2.** వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్)గా నియమితులయిన సందర్బంగా శుక్రవారం మండల వైస్సార్సీపీ నాయకులు అభినందించారు. వైస్సార్సీపీ మండల నాయకులు కుక్కల సత్యనారాయణ పాలా వెంకట నరసయ్య గుబ్బల రాధాకృష్ణ కేతా రాధా కృష్ణ కలిసి కొమ్ముచిక్కాలలోని గుంటూరి పెద్దిరాజు నివాసానికి వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## ఉత్తరకంచిలో ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవాలు

**--ముఖ్య అతిథులుగా మంతెన వెంకటరమణ, ఇళ్ల అప్పారావు, శీరం శ్రీను**

**--ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి ఆదేశాలతో సూపర్‌వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం**



**కాకినాడ జిల్లా అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామంలో 9వ పోషణ మాసోత్సవం-2026, అంగన్‌వాడీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అక్టోబర్ 7వ తేదీ వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ టీడీఆర్ పద్మావతి ఆదేశాలతో, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి పర్యవేక్షణలో ఉత్తరకంచిలో కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 141 అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడు రోజుల చొప్పున ప్రత్యేక కార్యక్రమాలకు షెడ్యూల్ రూపొందించారు. ఉత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ టీచర్స్,చిన్నారుల తల్లులు, కుటుంబ సభ్యులను కేంద్రాలకు ఆహ్వానించి పోషకాహారం, ఆరోగ్యం, మహిళా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. చిన్నారుల కోసం ఆటలు, చిత్రలేఖనం, పాటలు, చిన్న చిన్న ప్రదర్శనలు వంటి వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్తరకంచిలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాల టీచర్స్, ఆయాలను ఘనంగా సన్మానించారు. ఉత్తరకంచి తాజా మాజీ సర్పంచ్ మంతెన వెంకట రమణ, సుబ్బారారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, జనసేన నాయకులు శీరం శ్రీను ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి అంగన్‌వాడీ సిబ్బందిని అభినందించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధి పొందుతున్న తల్లుల్లో ఇద్దరు, ముగ్గురిని కూడా సత్కరించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు తెలుగు భాషలో కామిక్ పుస్తకంతో పాటు ప్రధానమంత్రి లేఖను అందజేయనున్నారు. చిన్నారుల పోషకాహారంపై కథలు, సంభాషణల రూపంలో సులభంగా అర్థమయ్యేలా ఈ పుస్తకంలో వివరించారు. చిన్నారులు, తల్లులు, కుటుంబ సభ్యుల్లో పోషకాహారం, ఆరోగ్యం, మహిళా సంక్షేమంపై అవగాహన పెంపొందించడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని ఐసీడీఎస్ అధికారులు తెలిపారు.

## మహాత్మగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించిన వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి



**గుంతకల్లు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై. వెంకట రామిరెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతిరెడ్డి పాల్గొన్ని మహాత్ముల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా నైరుతిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరంలో మహాత్మా గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని, దేశ నిర్మాణంలో మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి పోషించిన పాత్ర స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారి ఆశయాలను స్మరించు కుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ, మండల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి రోజున నిబంధనలు బేఖాతర్

**:-కౌతాళంలో విచ్చలవిడిగా మాంసం విక్రయాలు, పట్టించుకోని అధికారులు!**





**కౌతాళం,అక్టోబర్ 02 ప్రజా జ్యోతి మహాత్మా గాంధీ జయంతి (అక్టోబర్ 2)** సందర్భంగా మాంసం విక్రయాలపై ప్రభుత్వ నిషేధాలు ఉన్నప్పటికీ,కౌతాళం మండల కేంద్రంలో నిబంధనలు పూర్తిగా తుంగలో తొక్కారు. అధికారులు పట్టించుకోకపోవడాన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారులు యథేచ్ఛగా దుకాణాలు తెరిచి, చికెన్,మటన్‌ను అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను దోచుకున్నారు. రహస్యంగా, బహిరంగంగా మాంసం అమ్ముతున్నా స్థానిక పంచాయతీ, మున్సిపల్ అధికారులు కనీసం తనిఖీలు చేయకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పడకేసిన పారిశుధ్యం పర్యవేక్షించని అధికారులు

- అంటువ్యాధులకు త్వరలో ఆహ్వానం





**హిందూపురం: అక్టోబర్ 2: ప్రజా జ్యోతి న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి: ప్రభుత్వ రికార్డులలో భారీ ఆదాయ వనరులు వేలాది మంది జనాభాతో ఒక విశిష్టమైన మేజర్ పంచాయతీ గా గుర్తింపు పొందింది హిందూపురం మండలంలోని కిరికెర గ్రామ పంచాయతీ కాగితాల మీద పారిశుధ్య నిర్వహణ మరియు గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఏటా రికార్డు స్థాయిలో ప్రజాధనం ఖర్చవుతున్నట్లు లెక్కలు చూపిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులు మాత్రం దానికి పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి పల్లె ప్రగతి స్వచ్ఛత నినాదాలు ఎక్కడా ఆచరణలో కనిపించడం లేదు ఊరి పొలిమేరల నుంచి లోపలి వీధుల వరకు ఎటు చూసినా కనీస నిర్వహణ పూర్తిగా క్షీణించి నివాస గృహాలు వీధుల్లో మురుగునీరు నిలిచి తీవ్రమైన దుర్వాసన దోమలు ఈగలు విష కీటకాలు పాములు ఎటు చూసినా దర్శనమిస్తున్నాయి దీనికి స్థానిక పంచాయతీ యంత్రాంగం యొక్క ఘోర వైఫల్యం మరియు దీర్ఘకాలిక అలసత్వం కారణంగా కిరికెర గ్రామ పంచాయతీ ప్రజల నిత్యజీవితం తీవ్రమైన ఇబ్బందుల్లో పడింది నిర్వహణ లోపం.. నివాస ప్రాంతాల్లో మురుగునీటి నిల్వలు కిరికెర గ్రామంలోని అంతర్గత రహదారులు మరియు మురుగునీటి కాలువలు సరైన పర్యవేక్షణ లేక పూర్తిగా పూడికతో నిండిపోయాయి. దీనివల్ల నిత్యం భూగర్భ వ్యవస్థ ద్వారా లేదా క్రమబద్ధమైన కాలువల ద్వారా ప్రవహించాల్సిన మురుగునీరు కాలువలు దాటి రోడ్లపైకి వస్తోంది నివాస గృహాల ముందే మురికినీరు పెద్ద ఎత్తున నిలిచిపోయి తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోంది. వీధులలో కాలు పెట్టడానికి వీల్లేని విధంగా మురికి నీరు విస్తరించి ఉండటంతో స్థానికులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ కాలుష్య వాతావరణంలో నివసించలేక ప్రయాణించలేక నిత్యం తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో నిల్వ ఉన్న నీరు ఇళ్ల పునాదుల్లోకి చేరి భవనాల మనుగడకే ముప్పు తెస్తోంది కనీసం వీధులను నడవడానికి యోగ్యంగా ఉంచాలన్న కనీస బాధ్యతను కూడా స్థానిక అధికార యంత్రాంగం విస్మరించడం ఇక్కడి దుస్థితికి అద్దం పడుతోంది. నిర్మూలన లేని వ్యర్థాలు.. పడకేసిన పారిశుధ్య నిర్వహణ గ్రామ పరిధిలో సమయానికి పారిశుద్ధ కార్మికుల చేత నిలిచి ఉన్న మురుగునీరు సరైన దిశలో మళ్లించడానికి ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని గ్రామపంచాయతీ అధికారులు కనీసం పర్యవేక్షణ కూడా చేయడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రోజుల తరబడి కుళ్ళిపోతున్న వ్యర్థాలు నిల్వ ఉన్న మురుగునీరు కలిసి పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయి. కాలుష్య కారకాలు తీవ్రంగా పెరుగుతున్నాయి. ప్రజలు నివసించే పరిసర ప్రాంతాలు ఇంతలా క్షీణిస్తున్నా కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడం కానీ దోమల నివారణకు రసాయన ఫాగింగ్ చర్యలు చేపట్టడం కానీ పంచాయతీ వారు చేయడం లేదు. ఇదంతా కళ్లముందే స్పష్టంగా కనిపిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వారి నిర్లిప్తతను చాటుతోంది నిత్యం పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహించాల్సి ఉన్నా, క్షేత్రస్థాయిలో ఆ ప్రభావం ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం. ఆదాయం భారీగా ఆచరణ శూన్యం: జవాబుదారీతనం ఏది? ఒక మేజర్ పంచాయతీకి వివిధ రకాల పన్నులు ప్రభుత్వ గ్రాంట్ల రూపంలో ప్రతి ఏటా భారీగా నిధులు అందుతుంటాయి పారిశుధ్య కార్మికుల వేతనాలు రసాయనాల కొనుగోలు డ్రైనేజీల మరమ్మతుల పేరిట బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. మరి అంతలా నిధులు విడుదలవుతున్నప్పుడు క్షేత్రస్థాయిలో పనులు ఎందుకు జరగడం లేదనే ప్రశ్న ప్రతి ఒక్కరిలోనూ తలెత్తుతోంది. సమస్యను వివరిస్తాం ప్రజలు పంచాయతీ కార్యాలయానికి వెళ్తే సరైన సమాధానం ఇచ్చే బాధ్యత గల అధికారులు సీట్లలో ఉండటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు కార్యాలయాలకే పరిమితమవుతున్న పాలనా యంత్రాంగం క్షేత్రస్థాయి పర్యవేక్షణను పూర్తిగా గాలికొదిలేసింది ప్రజల నుంచి వసూలు చేస్తున్న పన్నుల నిధులు దేనికి ఖర్చు చేస్తున్నారో సమాధానం చెప్పాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శి మరియు సంబంధిత అధికారులపై ఉంది. మిట్టమీద పల్లి గాంధీజీ చెప్పిన మాటలు పల్లెలు ప్రగతికి మెట్లు అన్నారు గాంధీ జయంతి రోజు నాడే మా గ్రామంలో మురికి నీరు ఇంకా నిలిచి ఉంది అని ఒక బాధ్యత గల పౌరుడు తెలియజేసే రోజు దగ్గరే నిలిచి ఉన్నాం ఒకవైపు ప్రభుత్వాలు “స్వచ్ఛ భారత్”, “బడిబాట” అంటూ గొప్పగా ప్రచారం చేస్తుంటే క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు దానికి పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను ఆనుకుని రోజుల తరబడి మురుగునీరు నిలిచి ఉన్నా, పంచాయతీ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానిక పంచాయతీ అధికారుల ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారు ఇక్కడ స్పష్టమవుతుంది తక్షణమే కిరికెర గ్రామపంచాయతీలో పలు గ్రామాలలో మురికి నీటి సమస్య తీవ్రమైన స్థాయిలో ఉన్నందున తక్షణమే అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం ఇవ్వాలని గ్రామ పంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు

# అడవుల సంరక్షణ!..






**వన్యప్రాణులరక్షణ మనఅందరి బాధ్యత!..**

**ఎఫ్.ఆర్.వో,ఎస్ రామకృష్ణ!..**

**వరరామచంద్రాపురం, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** వన్యప్రాణుల సంరక్షణ మనఅందరి భాధ్యతగా ఉండాలని అడవుల నరికి వేత, అక్రమవేట, వన్యప్రాణుల అక్రమ రవాణా, అరి కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వరరామచంద్రాపురం, ఎఫ్. ఆర్.వో, (ఫారెస్ట రేంజర్)ఎస్ రామకృష్ణ, స్పష్టం చేశారు.శుక్రవారం వరరామ చంద్రాపురం, ములకపల్లి, గ్రామంలో, వన్యప్రాణి అవగాహన వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయని, సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2 నుండి 8వ తేదీ వరకు జరిగే ఈవారోత్సవాలలో భాగంగా వి. ఆర్. పురం రేంజ్ సిబ్బంది అటవీ పరిసర ప్రాంతాల ప్రజలకు వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు.ప్రకృతిని కాపాడితే భవిష్యత్ తరాలను కాపాడినట్లేనని పేర్కొన్నారు. వన్యప్రాణులను కాపాడుటమన అందరి బాధ్యతని, ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.వన్య ప్రాణులను వేటాడుట చట్ట రీత్యా నేరమని, చెట్లను నరుకుట, వన్య ప్రాణుల వేటాడుట చేయరాదని చేస్తే చట్టప్రకారం శిక్షాఅర్హులని అన్నారు. జీవవైవిద్యం సమతుల్యతను కాపాడుట ప్రతి ఒక్కరి బాధ్యతని వివరించారు. వన్యప్రాణులను కాపాడితేనే పర్యావరణ సమతుల్యత జీవన వైవిధ్యం రక్షింపబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్వో ఎమ్ శ్రీనివాసరావు,ఎఫ్.ఎస్.ఓ,లు బి చుక్కయ్య, ఎఫ్.బి. వో,ఆదిలక్ష్మి,ఎఫ్.బి.వో భాస్కర్, నాగార్జున ఎమ్ సావిత్రి, ధారపల్లి బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్--2026లో చెన్నూరు మండలానికి రాష్ట్రస్థాయి గౌరవం

**బయనపల్లి గ్రామపంచాయతీకి రాష్ట్రస్థాయి అవార్డు జొన్నవరం హనుమంతుకు రాష్ట్రస్థాయి స్వచ్ఛత గ్రీన్ అంబాసిడర్ అవార్డు**




**చెన్నూరు, అక్టోబర్ 02:**గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్--2026లో వైఎస్ఆర్ జిల్లా చెన్నూరు మండలంలోని బయనపల్లి గ్రామపంచాయతీకి రాష్ట్రస్థాయి స్వచ్ఛ గ్రామపంచాయతీ అవార్డు, అలాగే అదే గ్రామపంచాయతీకి చెందిన శ్రీ జొన్నవరం హనుమంతు గారికి రాష్ట్రస్థాయి అవార్డు లభించడం చెన్నూరు మండలానికి గర్వ కారణమని ఎంపీడీఓ తెలిపారు. 02-10-2026న విజయవాడ నిర్వహించిన రాష్ట్రస్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఉన్నతాధికారుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.బయనపల్లి గ్రామపంచాయతీ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగంగా డోర్ టు డోర్ చెత్త సేకరణ, తడి--పొడి చెత్త వేరు చేయడం, పారిశుధ్య నిర్వహణ, వర్మీకంపోస్ట్ తయారీ, ౼ాభౌ౼జ షెడ్ నిర్వహణ, గ్రీన్ అంబాసిడర్ల సేవలు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఆరు నెలల్లో సుమారు 7.5 టన్నుల వర్మీకంపోస్ట్ ఉత్పత్తి చేయడం, సేకరించిన వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించడం వంటి చర్యలు గ్రామపంచాయతీకి రాష్ట్రస్థాయి గుర్తింపు రావడానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, “బయనపల్లి గ్రామపంచాయతీకి లభించిన రాష్ట్రస్థాయి అవార్డు ఒక్కరి విజయమే కాదు. ఎంపీడీఓ కార్యాలయం, డిప్యూటీ ఎంపీడీఓ/స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ అభివృద్ధి అధికారి, పంచాయతీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు మరియు గ్రామ ప్రజల సమిష్టి కృషికి లభించిన గుర్తింపు” అని తెలిపారు. అలాగే వైఎస్ఆర్ జిల్లా పరిషత్ జజుూ గారు, గారు, ణజుూ గారు మరియు జిల్లా కోఆర్డినేటర్, కడప గారు అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం, సహకారం మరువలేనివని ఎంపీడీఓ పేర్కొన్నారు.ఈ అవార్డు ద్వారా చెన్నూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు మరింత ఉత్సాహం లభించిందని, భవిష్యత్తులో స్వచ్ఛత, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, వర్మీకంపోస్ట్ తయారీ, షెడ్ల సమర్థవంతమైన నిర్వహణలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు చేపడతామని తెలిపారు.ఈ సందర్భంగా బయనపల్లి గ్రామపంచాయతీ ప్రజలకు, పంచాయతీ సిబ్బందికి, శ్రీ జొన్నవరం హనుమంతు గారికి, గ్రీన్ అంబాసిడర్లకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎంపీడీఓ చీ.ఝతీఝ జూతీఝఝ౹ుస తీవసుసు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీడీఓ

చెన్నూరు మండలం

## గాంధీ జయంతి పునస్కరించుకొని డొంకరాయిలో గ్రామసభ

**--గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు.**

**--మాజీ ప్రజాప్రతినిధులు,అధికారులు.**



**మోతిగూడెం ఆంధ్రసింహం ప్రతినిధి :**అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని డొంకరాయి గ్రామంలో బొడ్డగండి గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి పి. సతీష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ స్థాయి గ్రామసభ శుక్రవారం నిర్వహించారు.తొలుత మహాత్మాగాంధీ చిత్రపటానికి మండల,పంచాయతీ స్థాయి మాజీ ప్రజాప్రతినిధులు కరకా వెంకటరమణ, బాణం నూకరాజు, శరంకోట అబ్బాయిరెడ్డి, కిముడు మూర్తి, కొర్ర వెంకట్రావు,వివిధ శాఖల ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం గ్రామసభలో పలువురు మాట్లాడారు.ఈ సందర్భంగా గ్రామసభ దృష్టికి వచ్చిన పలు సమస్యలు, సందేహాలపై పంచాయతీ అభివృద్ధి అధికారి పి. సతీష్ సమాధానాలు ఇచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, గ్రామపంచాయతీలకు మంజూరయ్యే నిధులు, వాటి వినియోగంలో పాటించాల్సిన నిబంధనలు, పారదర్శకతకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# కోటేకల్ గ్రామం లో అభివృద్ధి పనులకు శ్రీకారం.. -గ్లోబల్ హార్టికల్చర్ హబ్ రాయలసీమ రైజింగ్ - ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు, అక్టోబర్ 02(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ని కోటేకల్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా ఎస్సీ కాలనీలో నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ (జేజేమ్ ) నిధులతో రూ.82.60 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఇంటింటికీ కుళాయి కనెక్షన్ల ద్వారా మెరుగైన తాగునీటి సరఫరా అందించేందుకు ఈ వసతి ఉపయోగపడనుంది. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ప్రజలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.మదనపల్లిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి , కేంద్ర ఆర్థిక మంత్రి సమక్షంలో ప్రారంభించిన -గ్లోబల్ హార్టికల్చర్ హబ్ రాయలసీమ రైసింగ్-కార్యక్రమాన్ని కోటేకల్‌లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అలాగే ఇంటిగ్రేటెడ్ హార్టికల్చరల్ డెవలప్మెంట్ ప్లాన్ ( ఐహెచ్ డి పి) కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వాతావరణ మార్పులకు అనుగుణంగా, సాంకేతిక పరిజ్ఞానం మరియు మార్కెట్ ఆధారిత విధానాలతో ఉద్యాన రంగాన్ని అభివృద్ధి చేయడం, ఉత్పత్తి నుంచి కోత అనంతర నిర్వహణ, ప్రాసెసింగ్, విలువ జోడింపు, మార్కెటింగ్, ఎగుమతుల వరకు సమగ్ర అభివృద్ధి చేపట్టడం ద్వారా రైతులకు మరింత ప్రయోజనం కల్పించవచ్చని తెలిపారు.ఎల్‌నినో ప్రభావం, వాతావరణ ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా విజయవంతంగా పంటలు సాగు చేసిన ఐదుగురు రైతులను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి కొత్త సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం తదితర మౌలిక వసతులపై అధికారులకు సూచనలు చేశారు.గ్రామ ప్రజలతో మాట్లాడి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కురవ మల్లయ్య , తాసిల్దార్ శ్రీనివాసులు, ఈఓఆర్డి, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ డీఈ, ఏఈ, పీఏసీఎస్ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ శంకరయ్య,సచివాలయం సిబ్బంది, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీడీపీ మండల అధ్యక్షులు, నాయకులు, క్లస్టర్ కన్వీనర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గన్నవరంలో వైఎస్సార్‌సీపీ మండల స్థాయి విస్తృత సమావేశం

**మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అధ్యక్షతన భేటీ**
**స్థానిక సంస్థల ఎన్నికలపై శ్రేణులకు దిశానిర్దేశం**
**మాజీ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం**
**రూ. 5 లక్షల బీమా కార్డుల పంపిణీ**



**ఎటపాక, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు రాబోయే రాజకీయ కార్యాచరణపై దిశానిర్దేశం చేసేందుకు శనివారం మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కమిటీ ప్రకటించింది. ఎటపాక మండలం గన్నవరం గ్రామంలోని వైఎస్సార్సీపీ మండల ప్రధాన కార్యదర్శి ఆకుల దయాకర్ నివాస ప్రాంగణంలో శనివారం ఉదయం 9:00 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానుంది. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి నాగులపల్లి ధనలక్ష్మి ఈ సమావేశానికి అధ్యక్షత వహించి పార్టీ శ్రేణులనుద్దేశించి ప్రసంగించనున్నారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించనున్నారు. ఇటీవల జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో, ప్రజాసేవలో నిలిచిన ఆయా మాజీ ప్రజాప్రతినిధులను వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యుల సమక్షంలో నాగులపల్లి ధనలక్ష్మి చేతుల మీదుగా ఘనంగా సన్మానించను న్నారు. దీంతోపాటు పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రూ.5 లక్షల ప్రమాద బీమా పథకానికి సంబంధించిన వైఎస్సార్సీపీ గుర్తింపు కార్డులను కూడా లబ్ధిదారులకు ఆమె పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పార్టీ మండల కమిటీ పిలుపునిచ్చింది.

# పొందూరులో దగ్ధమైన షాపింగ్ కాంప్లెక్స్







- పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన దుండగులు
- రూ.2 లక్షల 50 వేల ఆస్తి నష్టం
- స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో ఓ షాపింగ్ కాంప్లెక్స్‌లో అగ్నిప్రమాదం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే అంబేద్కర్ జంక్షన్ నుంచి రాపాక జంక్షన్‌కు వెళ్లే రహదారి సమీపంలో నల్లబరిక వెంకటరమణ ,పైడిరాజు అనే ఇద్దరు వ్యక్తులు శ్రీ రాజేశ్వరీ షాపింగ్ కాంప్లెక్స్ ను నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం నాడు గుర్తుతెలియని వ్యక్తులు షాపు పైభాగంలోని సిమెంట్ రేకులకు కన్నం పెట్టి ,ఆ కన్నం ద్వారా పెట్రోల్ పోసి నిప్పంటించారు.ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు షాపు యాజమానికి మంటలు వస్తున్న విషయాన్ని స్థానికులు తెలియజేశారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకుని అప్రమత్తమైన షాపు యజమాని ఫైర్ స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఈ ప్రమాదంలో షాపులోని ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమైనట్లు, సుమారు రూ.2 లక్షల 50 వేల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు యజమాని తెలిపారు. నిన్న శుక్రవారం సాయంత్రం తనకు మరికొంతమంది వ్యక్తులకు మధ్య వాగ్వివాదం జరిగిందని ,ఆ వివాదానికి సంబంధించిన వ్యక్తులే ఈ ఘటనకు పాల్పడ్డారా. లేక మరెవరైనా గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారా అన్నది తెలియదని పోలీసులకు తెలిపారు. షాపు యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్. ఐ రాజేష్ తెలిపారు.

# హెల్మెట్ ధరించిన వారిని వాహనం దిగి అభినందించిన ఎస్పీ

**కనగాల వద్ద బైక్‌దారులను స్వయంగా ఆపి ప్రశంసించిన బాపట్ల ఎస్పీ ఉమామహేశ్వర్**





**బాపట్ల అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఐపీఎస్ ప్రత్యేక చొరవ చూపారు. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరిని చూసి తన వాహనాన్ని నిలిపి, స్వయంగా కిందకు దిగి వారిని అభినందించారు.రేపల్లెలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన బందోబస్తు విధులు ముగించుకుని బాపట్లకు తిరిగి వస్తున్న సమయంలో గురువారం రాత్రి చెరుకుపల్లి మండలం కనగాల సమీపంలోని జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. ఒకే బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరూ హెల్మెట్ ధరించి ఉండటాన్ని గమనించిన ఎస్పీ వెంటనే తన వాహనాన్ని ఆపి వారి వద్దకు వెళ్లారు. ఇద్దరూ హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్నందుకు మనస్ఫూర్తిగా అభినందించి, ఇదే విధంగా నిబంధనలు పాటిస్తూ ఇతరులకు సైతం ఆదర్శంగా నిలవాలని సూచించారు.ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్పీ సూచించారు. హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లాలో శిరోరక్ష. ప్రాణరక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదం ఎప్పుడు, ఏ రూపంలో జరుగుతుందో ఎవరూ ఊహించలేరని, ప్రమాద సమయంలో తలకు గాయాలు కాకుండా హెల్మెట్ రక్షణగా నిలుస్తుందని చెప్పారు. ప్రమాదం చెప్పి రాదు. మన జాగ్రత్తే మనకు రక్షణ అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని బాధ్యతగా హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని ఎస్పీ కోరారు. హెల్మెట్ ధరించిన ఇద్దరు వాహనదారులను ఎస్పీ స్వయంగా వాహనం దిగి అభినందించడం అక్కడి వాహనదారులను ఆకట్టుకుంది.

## గంతుల మల్లికార్జున ను ఘనంగా సన్మానించిన నారా లోకేష్ అభిమాన సంఘం



**గుంతకల్లు అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి):** నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం గుంతకల్లు మండల అధ్యక్షుడిగా ఎన్నికైనటు వంటి గంతుల మల్లికార్జున ను ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు హాజరైనారు. ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున గత 20 ఏళ్లుగా ప్రజలకు సేవలు అందిస్తూ ఎన్నో పోరాటాలు చేసి ప్రజలకు మేరుగైన సౌకర్యాలు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకు డు మస్తాన్, నారా లోకేష్ అభిమాన సంఘం వైస్ ప్రెసిడెంట్ దబ్బర నారాయణ, సెక్రటరీ బ్రహ్మయ్య, కోశాధికారి గంతులు రమణ, కదిరప్ప, కంబగిరి రాము,కసాపురం ఆలయ ధర్మకర్త చక్రవర్తి స్వామి, టిడిపి నాయకులు బాబురావు, ఓబులేసు, వెంకటేష్ మరియు మల్లికార్జున మిత్ర బృందం పాల్గొన్నారు.

## బద్వేల్‌లో గాంధీజీకి ఘన నివాళి అర్పించిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని బద్వేల్ పట్టణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో ఉన్న గాంధీ విగ్రహానికి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చూపిన అహింసా మార్గం, సత్యాగ్రహం ఎప్పటికీ ఆదర్శనీయమని కొనియాడారు. మహాత్ముని ఆశయ సాధనకు, దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలను పెంపొందించడమే మనం ఆ బాపూజీకి ఇచ్చే నిజమైన నివాళి అని పవన్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాసభ జిల్లా వాణిజ్య సెల్ వైస్ చైర్మన్ ఏలూరు నాగార్జున, బద్వేల్ బిజెపి పట్టణ అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రవీంద్ర, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అహింస సమర్గాలే సమాజానికి ఆదర్శం తహసీల్దార్ సలీమా



**బాపట్ల అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు సమాజానికి ఎప్పటికీ ఆదర్శప్రాయమని తహసీల్దార్ సలీమా అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సలీమా మాట్లాడుతూ. గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలోనే కాకుండా సమాజంలో శాంతి, సామరస్యం, సమానత్వం నెలకొల్పేందుకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు ఆదర్శనీయం ఎంపీ కృష్ణ ప్రసాద్, కలెక్టర్ వినోద్‌కుమార్



**బాపట్ల అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బాపట్ల కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో బాపట్ల ఎంపీ, ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని గాంధీజీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో గాంధీజీ ఆశయాలను స్మరించుకున్నారు. ఎంపీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ. అహింసా సిద్ధాంతాన్ని ఆయుధంగా చేసుకుని దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ సాగించిన ఉద్యమాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతో గాంధీజీ గ్రామ స్వరాజ్యానికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆధునిక ప్రచార సాధనాలు లేని సమయంలోనూ ఆయన పిలుపుతో లక్షలాది మంది స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములయ్యారని గుర్తుచేశారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ శాంతి, అహింస మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన గాంధీజీ ఆశయాలు నేటి తరానికి ఆదర్శమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజాసేవలో అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరేలా కృషి చేయడమే నిజమైన ప్రజాసేవ అని పేర్కొన్నారు.జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ మాట్లాడుతూ గాంధీజీ ఆలోచనలు తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడిగా గాంధీజీ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఆర్వో లవన్న, ఆర్డీవో హరికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజం

**ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను బాధ్యతగా తీసుకోవాలి, కలెక్టర్ వినోద్‌కుమార్**

**బాపట్ల అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పరిశుభ్రత, స్వచ్ఛత కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బాపట్లలోని సాయిరామ్ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వివిధ రంగాల్లో స్వచ్ఛత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించిన వారికి 72 జిల్లాస్థాయి అవార్డులు అందజేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు గాంధీజీ చిత్రపటానికి కలెక్టర్, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి అవార్డుల ప్రదానోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పనిలో, ఉద్యోగంలో, మనస్సులో స్వచ్ఛత ఉండాలన్న గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. స్వచ్ఛత వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఆర్థిక పరిస్థితులు కూడా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఆరు నెలల క్రితం సాధారణంగా ఉన్న సూర్యలంక బీచ్‌ను సమష్టి కృషితో పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దామని, ప్రస్తుతం పర్యాటకులను ఆకర్షిస్తోందని తెలిపారు. సూర్యలంక బీచ్‌కు రాష్ట్రస్థాయిలో రెండు అవార్డులు లభించడం జిల్లా ప్రజలు, అధికారులు, సిబ్బంది సమష్టి కృషికి నిదర్శనమన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. స్వచ్ఛత కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ కలెక్టర్ అభినందించారు. జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను ప్రతి నెల మూడో శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెత్త నిర్వహణ, వ్యర్థాల తొలగింపు, చెత్త నుంచి సంపద సృష్టించడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. చీరాలలోని ఏపీ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, రేపల్లె ఆర్టీసీ బస్టాండ్, సూర్యలంక బీచ్, చెరుకుపల్లి గ్రామ సంఘాలు రాష్ట్రస్థాయి అవార్డులకు




ఎంపికైనట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డీఈవో శ్రీనివాస్‌సింగ్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, జిల్లా పరిశ్రమల మేనేజర్ వై.రామకృష్ణ, మహిళా సంక్షేమ శాఖ పీడీ ఎస్.సువర్ణ, డీఆర్‌డీఏ పీడీ సింగయ్య, మెప్మా పీడీ ఆనంద సత్యపాల్, వివిధ శాఖల అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు భరోసా

**– లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి ,మాజీ ఎంపీపీ కూన ప్రమీల**

**పొందూరు ప్రజాజ్యోతి న్యూస్ :**ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని ఆమదాల వలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ సతీమణి ,మాజీ ఎంపీపీ కూన ప్రమీల పేర్కొన్నారు. పొందూరు మండలం కింతలి తండ్యాం నర్సాపురం ధర్మపురం బురిడి కంచరాం గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా లబ్దిదారులకు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె చేతుల మీదుగా స్వయంగా లబ్ధిదారునికి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స చేయించుకోలేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన వారికి ఈ పథకం ద్వారా సహాయం అందేలా తమ వంతు కృషి చేస్తామని



తెలిపారు. ఆపద సమయంలో ప్రభుత్వం అందిస్తున్న సహాయం బాధిత కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండల అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ, పి. ఎ.సి.ఎస్ చైర్మెన్ వండాన



మురళీ,జిలా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పైడి అరుణ, మద్దిల శ్రీనివాస రావు , దండా రవి , ఆనం పాపారావు భాస్కర రావు ,కింతలి గ్రామ మాజీ సర్పంచ్ పైడి రాంప్రసాదరావు, ఎంపీటీసీ కూటికుప్పల హనుమంతు రావు మాజీ సర్పంచ్ దవళ గణపతి రావుతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా పొందూరులో ప్రత్యేక గ్రామసభ

**– వికసిత్ భారత్ రామ్ జీ పథకంలో**

**30 పనులపై తీర్మానాలు**

**పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్:**గాంధీ జయంతిని పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి,ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పలు అంశాలపై గ్రామసభలో చర్చించారు. వికసిత్ భారత్ రామ్ జీ పథకంలో భాగంగా మండల పరిధిలో చేపట్టాల్సిన 30 అభివృద్ధి పనులపై గ్రామసభలో తీర్మానాలు చేశారు. గ్రామాల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పనులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులు



సూచించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామసభలో ప్రజలు తమ సమస్యలను, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్ వాసుదేవ రావు తెలిపారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా గ్రామాల అభివృద్ధి, స్వావలంబన దిశగా అందరూ




కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ ఈ.ఓ పొన్నాడ జగదీష్ , మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, మాజీ ఎంపీటీసీ కోరుకొండ సాయి కుమార్, ఏ.పి.ఓ పైల శ్రీనివాస రావు, ఏపి.యం రామ్మూర్తి కూటమి నాయకులు కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాయలసీమలో ఉద్యాన గ్లోబల్ హార్టికల్చర్ హబ్

**డోన్ (ప్రజా జ్యోతి) అక్టోబర్2** నంద్యాల జిల్లాడోన్ మండలంలోని యు.కొత్తపల్లి గ్రామంలో అధికారి కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిపాల్గొన్నారు. మదనపల్లిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్,కు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమాన్ని యు.కొత్తపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అధికారులు, రైతులు, ప్రజలతో కలిసి వీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాయలసీమను ఉద్యానరంగంలో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కీలక అడుగు ,ఉద్యాన పంటల సాగులో ఆధునిక సాంకేతికత, పరిశోధన, శిక్షణ, ప్రాసెసింగ్, నిల్వ, మార్కెటింగ్, ఎగుమతులకు ప్రాధాన్యత కల్పించడం ద్వారా రైతులకు మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అధికారి కళ్యాణి



మాట్లాడుతూ, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ద్వారా వ్యవసాయ, ఉద్యానరంగంలో ఆధునిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి, పరిశోధనలకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు రైతులు పండించిన పంటలకు మెరుగైన ధరలు లభించేలా పంటల విలువ పెంపు, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెట్ అనుసంధానం, ఎగుమతులు వంటి విషయాలపైదృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, రాయలసీమలోని రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయనీ తెలిపారు, ఉద్యానరంగానికి ఉన్న




అవకాశాలను సద్వినియోగం చేసుకుని రైతులకుఅవసరమైన సహకారం అందించేందుకు ఎప్పుడు ముందుంటామని తెలిపారు. రైతుసంక్షేమం,ఆధునిక వ్యవసాయం, రైతులకుమేలు జరిగేలా చేస్తామనితెలిపారు, ఈ కార్యక్రమంలో, ఉద్యానవనం అధికారి కళ్యాణి, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ ,జిల్లా ఉపాధ్యక్షులుశ్రీనివాసులు యాదవ్, లక్ష్మిరెడ్డి, బిజెపి రమణ , బిజెపిరవికుమార్ బిజెపిహేమ సుందర్, మిన్నెల, కొత్తపల్లి నబి రసూల్ ,నాగూర్ భాష, సులోచన ,వెంకటరాముడు ,దస్తగిరి, కొత్తపల్లి ప్రజలు, రైతులు, నాయకులు పాల్గొన్నారు,

# గాంధీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

**– ఆమదాలవలసలో మహాత్మా గాంధీ నూతన విగ్రహావిష్కరణ**

**– కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే కూన రవికుమార్**

**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:**ఆమదాలవలస పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ నూతన విగ్రహాన్ని ఆమదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ.. “దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీజీ పోషించిన పాత్ర చిరస్మరణీయం. సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి ఆయన సిద్ధాంతాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయ న్నారు. గాంధీజీ చూపిన అహింస, శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలి” అని అన్నారు. గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి రోజున స్మరించుకో వడం మాత్రమే కాకుండా, వాటిని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు.



సమాజంలో శాంతి, సోదరభావం, ఐక్యతను పెంపొందించే దుకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గాంధీ జయంతి సందర్భంగా ఆమదాలవలస పట్టణంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే కూన రవికుమార్ పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటాలని, వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా స్వచ్ఛమైన, పచ్చని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు

## శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం, ఉరుకుందకు స్వచ్ఛ ఆంధ్ర 2026 -- జిల్లా స్థాయి అవార్డు






**కౌతాళం,అక్టోబర్ 02 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం, ఉరుకుందకు స్వచ్ఛ ఆంధ్ర 2026 జిల్లా స్థాయి అవార్డు లభించింది. దేవస్థానంలో ఉత్తమ సేవలు, పరిశుభ్రత మరియు స్వచ్ఛత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు గుర్తింపుగా ఈ అవార్డును శ్రీమతి సిరి ఐఏఎస్, జిల్లా కలెక్టర్,కర్నూలు వారి చేతుల మీదుగా దేవస్థాన డిప్యూటీ కమిషనర్ శ్రీమతి కె. వాణికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన అభివృద్ధి, పరిశుభ్రత మరియు భక్తులకు మెరుగైన సేవలందించడంలో కృషి చేస్తున్న అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలియజేసియున్నార. ఈ కార్యక్రమంలో దేవస్థాన పర్యవేక్షకులు మరియు అర్చకులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకం

**బాపట్ల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా జయంతి వేడుకలు**

**బాపట్ల అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతి నిధి)** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని బాపట్ల పట్టణ పోలీస్‌స్టేషన్ లో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ సీఐ రాంబాబు, ఎస్సై విజయ్‌కుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ రాంబాబు మాట్లాడుతూ. సత్యం, అహింసను ఆయుధాలుగా మలుచుకుని స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చిన



మహాత్మా గాంధీ జీవితం ప్రతి తరానికీ స్ఫూర్తిదాయకమన్నారు. గాంధీజీ పాటించిన సత్యం, శాంతి, సహనం, సేవాభావం వంటి విలువలు సమాజంలో నేటికీ ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత గాంధీజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో శాంతి, సామరస్యాలను పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. ప్రజల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ రైటర్ కరిముల్లా, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్ముని ఆశయాలను ఆచరించడమే ఘనమైన నివాళి

**గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే**

**బాపట్ల అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గాంధీ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని గడియార స్తంభం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ సత్యం, అహింసా



సిద్ధాంతాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశం కోసం మహాత్ముడు చేసిన త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు మందపాటి ఆంద్రెయ, మాజీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాల నారాయణ, జనసేన అంజనేష్‌తో పాటు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రసిద్ధి చెందిన పొందూరు ఖాదీవస్త్రాలు గుర్తింపు తీసుకురావడంలో మహాత్మాగాంధీ పాత్ర కీలకం!..

**మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమంలో!..**

**జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**

**వరరామచంద్రాపురం, అక్టోబర్ 2(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ప్రపంచ ప్రసిద్ధి చెందిన,పొందూరు ఖాదీ, చేనేత వస్త్రాలకు,గుర్తింపు తీసుకురావడంలో మహాత్మా గాంధీ,ఆలోచనలు ఎంతో




స్ఫూర్తిదాయకమని,జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, స్పష్టం చేశారు. శుక్రవారం జయంతిని పురస్కరించుకుని వరరామచంద్రాపురం మండ లం రాజుపేట పంచాయతీపరిధిలోని రాజుపేటకాలనీ గ్రామ సచివాలయంలో మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసిఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాంధీ చూపిన సత్యం,ధర్మం,అహింసా, స్వదేశీ మార్గాలను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఖాదీవస్త్రం కేవలంవస్త్రంకాదని గాంధీజీ ఆలోచన స్వాలంబన, గ్రామీణ ఆర్థికవ్యవస్థకు ప్రతీరూపంమని ఆయన కొనియాడారు. ఖాదీ వస్త్రం మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమని,సహజ సిద్ధమైన అలవాట్లును ఆయన ఎంతో ఆస్వాదిస్తారని తెలిపారు. మహాత్మాగాంధీ గాంధీ అలవాట్లు ప్రస్తుతయువతకు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. గాంధీజీ సేవలను స్మరించుకున్నారు. రాజుపేట పంచాయతీ పరిధిలో వీబీజీ రామ్‌జీ ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఉపయోగకరమైన పనులను గుర్తించి,వాటి వివరాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులను కోరారు. గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులనుగుర్తించి, వాటి పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. కుల మతాలు పార్టీల బేధం లేకుండా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ అధ్యక్షులు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ప్రజాసేవా దృక్పథం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న ప్రత్యేక శ్రద్ధగురించి గ్రామస్తులకు వివరించారు. ప్రజలకు మెరుగైన పాలన,పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని గాంధీజీ ఆశయాలు -- ప్రజాసేవకు స్ఫూర్తి, గ్రామాభివృద్ధి, మనందరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ పంచాయతీ అభివృద్ధి అధికారి సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పెదపెట్ల పవన్ కళ్యాణ్, ములకాల కిషోర్ కుమార్ సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్,టి.డి.పి నాయకులు సింహాచలం ,భాను, మాజీ ఉప సర్పంచ్ ముంజపు రాము,టెక్నికల్ అసిస్టెంట్ కత్తుల వర్మ శేఖర్,సచివాలయ సిబ్బంది కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లపై రాజకీయ డ్రామాలు ఆపాలి

**- చట్టపరమైన శాశ్వత పరిష్కారం చూపాలి**
**- కేంద్రంపై ఒత్తిడి తేవాలి**
**34 శాతం రిజర్వేషన్ల జీవోలు నిలబడలేదు..**
**- సుప్రీంకోర్టుకు వెళ్తామనడం కాలయాపనే**
**- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం**

**అమదాలవలస, ప్రజాజ్యోతి న్యూస్ :** బీసీల రిజర్వేషన్ల విషయంలో కూటమి ప్రభుత్వం రాజకీయ డ్రామాలకు తెరతీస్తోందని మాజీ స్పీకర్, వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి తమ్మినేని సీతారాం విమర్శించారు.శుక్రవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన బీసీ రిజర్వేషన్లు,స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో స్పందించారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేశామని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నప్పటికీ ఆ రిజర్వేషన్లకు సంబంధించిన జీవోలను హైకోర్టు కొట్టివేసిందని ఆయన పేర్కొన్నారు.మొత్తం రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని దాటే విషయంలో సుప్రీంకోర్టు నిర్దేశించిన న్యాయసూత్రాలు, అవసరమైన ఆధారాలపై హైకోర్టు ప్రశ్నలు లేవనెత్తిందని తాజా తీర్పు నేపథ్యంలో ఆయన వ్యాఖ్యానించారు.

**సుప్రీంకోర్టుకు వెళ్తామనడం మాత్రమే పరిష్కారం కాదు**

హైకోర్టు తీర్పు అనంతరం మళ్లీ సుప్రీంకోర్టుకు వెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారని,అయితే గతంలో కోర్టులు ఇదే అంశంపై స్పష్టమైన న్యాయపరమైన సూత్రాలను నిర్దేశించాయని తమ్మినేని అన్నారు.34 శాతం రిజర్వేషన్లు కోర్టులో నిలబడేలా చేయడం,భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు కోర్టులో నిలబడని జీవోలను జారీ చేసి,ఆ తర్వాత కోర్టే అడ్డుకుందని చెప్పడం ద్వారా బీసీలకు ఏం ప్రయోజనం కలుగుతుందని ప్రశ్నించారు.

**కేంద్రంలో మీ ప్రభుత్వమే.. శాశ్వత పరిష్కారం ఎందుకు కాదు?**

కేంద్రంలోనూ,రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉందని తమ్మినేని గుర్తుచేశారు.పార్లమెంట్‌లో తమ పార్టీకి చెందిన ఎంపీలు ఉన్నప్పటికీ బీసీ రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం కోసం కేంద్రంపై ఎంత ఒత్తిడి తెచ్చారో చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అవసరమైన రాజ్యాంగపరమైన,చట్టపరమైన మార్పుల కోసం కేంద్రంతో చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు.కేవలం కోర్టులకు వెళ్లడం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని అన్నారు.

**34 శాతం రిజర్వేషన్ల చరిత్రను వక్రీకరించొద్దు**

34 శాతం రిజర్వేషన్లను తానే తీసుకొచ్చినట్లుగా చంద్రబాబు చెప్పుకోవడం వాస్తవాలను వక్రీకరించడమేనని తమ్మినేని ఆరోపించారు.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన చట్టపరమైన ప్రక్రియ 1990లలోనే ప్రారంభమైందని,1994లో వచ్చిన పంచాయతీరాజ్ చట్టం అనంతరం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన నిబంధనలు అమల్లోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. అప్పటి ప్రక్రియను ఇప్పుడు తన ఘనతగా చెప్పుకోవడం ఎందుకని ప్రశ్నించారు.

**బీసీలు అమాయకులు కాదు**

ఏ ప్రభుత్వం ఏం చేసింది,ఎవరు ఏ నిర్ణయం తీసుకున్నారు,ఎవరు బీసీలకు ఏం ఇచ్చారు అన్న విషయాలను బీసీ సమాజం గమనిస్తోందని తమ్మినేని అన్నారు.బీసీలను ఎన్నికల సమయంలో గుర్తు చేసుకుని,ఎన్నికలు ముగిసిన తర్వాత వారి సమస్యలను విస్మరించి, మళ్లీ ఎన్నికలు వచ్చినప్పుడు బీసీల పేరును రాజకీయంగా ఉపయోగించుకోవడం ఇక చెల్లదని వ్యాఖ్యానించారు.

**మాజీ సీఎం వై ఎస్ జగన్ హయాంలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యం**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు కేవలం చట్టబద్ధమైన రిజర్వేషన్లకే పరిమితం కాకుండా రాజకీయ ప్రాతినిధ్యంలోనూ ప్రాధాన్యం కల్పించారని తమ్మినేని పేర్కొన్నారు.జడ్పీ చైర్మన్,మున్సిపల్ చైర్మన్, కార్పొరేషన్ పదవులతో పాటు ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ అవకాశాల్లోనూ బీసీలకు ప్రాధాన్యం ఇచ్చామని అన్నారు. బీసీ వర్గానికి చెందిన తనను శాసనసభ స్పీకర్‌గా అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టి జగన్ తనకు బీసీలపై ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తమ్మినేని తెలిపారు.బీసీలకు పెద్దఎత్తున రాజకీయ అవకాశాలు కల్పించిన చరిత్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.

**టీడీపీలోని బీసీ నేతలు ప్రశ్నించాలి**

టీడీపీలో ఉన్న బీసీ నాయకులు తమ సామాజిక వర్గానికి రిజర్వేషన్ల విషయంలో సమస్య వచ్చినప్పుడు ఎందుకు ప్రశ్నించడం లేదని తమ్మినేని నిలదీశారు.తమ నాయకుడిని ప్రశ్నించి,బీసీల హక్కుల కోసం గొంతెత్తాలని సూచించారు కేంద్రంలో కూటమి ప్రభుత్వం, పార్లమెంట్‌లో టీడీపీ ఎంపీలు ఉన్న నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం కోసం రాజ్యాంగపరమైన మార్పులు కోరాలని అన్నారు.నాయకుడు చెప్పింది చెప్పినట్లు వినడం కంటే బీసీలకు అన్యాయం జరుగుతున్నప్పుడు ప్రశ్నించడమే నిజమైన బీసీ నాయకత్వమని పేర్కొన్నారు.

**స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే**

స్థానిక సంస్థల ఎన్నికల విషయంలోనూ ప్రభుత్వం కాలయాపన చేయకుండా ముందుకు రావాలని తమ్మినేని డిమాండ్ చేశారు.హైకోర్టు ఆదేశాల మేరకు ఆరు వారాల్లో




ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాల్సి ఉందని, స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.బీసీ రిజర్వేషన్లను రాజకీయ అస్త్రంగా ఉపయోగించుకోవద్దని సూచించారు.

**బీసీల జీవితాలతో, రాజకీయ భవిష్యత్తుతో ఆటలాడొద్దు**

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు నిజంగా అమలు చేయాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే న్యాయపరంగా బలమైన చర్యలు తీసుకోవాలని తమ్మినేని అన్నారు.ఒకవైపు సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తూనే మరోవైపు కేంద్రంపై రాజకీయ ఒత్తిడి తీసుకువచ్చి అవసరమైన రాజ్యాంగ, చట్టపరమైన మార్పులకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.నేను 34 శాతం ఇచ్చాను.. వైసీపీ అడ్డుకుంది.. కోర్టు అడ్డుకుంది.. అంటూ ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం వల్ల బీసీలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు.బీసీలకు కావాల్సింది రాజకీయ డైలాగులు కాదని,వారి హక్కులకు శాశ్వత రక్షణ కల్పించే చట్టపరమైన పరిష్కారమని తమ్మినేని స్పష్టం చేశారు.కోర్టులో నిలబడని జీవోలను చూపించి బీసీలను మభ్యపెట్టే రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు.బీసీల పేరుతో రాజకీయ ప్రయోజనం పొందే రోజులు పోయాయని,ఎవరు ఏం చేశారు,ఎలా చేశారు, ఇచ్చిన హామీలను ఎలా అమలు చేశారు,భవిష్యత్తులో రిజర్వేషన్లను చట్టపరంగా ఎలా రక్షిస్తారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.

**రాజకీయ డ్రామాలు ఆపి శాశ్వత పరిష్కారం చూపాలి**

బీసీలకు నిజంగా న్యాయం చేయాలనుకుంటే ఇదే సరైన సమయమని తమ్మినేని అన్నారు.కేంద్రంలో తమ కూటమి ప్రభుత్వం ఉన్నందున పార్లమెంట్ వేదికగా రాజ్యాంగపరమైన పరిష్కారం కోసం ముందుకు రావాలని కోరారు. బీసీల హక్కుల విషయంలో ప్రభుత్వం రాజకీయ డ్రామాలు ఆపి చట్టబద్ధమైన పరిష్కారం తీసుకురావాలని డిమాండ్ చేశారు.బీసీలకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని, బీసీల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని తమ్మినేని సీతారాం స్పష్టం చేశారు.

# అనంతగిరి మండలంలో ఘనంగా గ్రామసభలు

**2026.27 ఉపాధి హామీ ప్రణాళికలపై ముందస్తు కసరత్తు.**
**రూ. 55.94 కోట్ల వేతనాల బడ్జెట్‌తో 17.93 లక్షల పనిదినాల కల్పనే లక్ష్యం.**
**- ఏ పీ.ఓ సన్యాసినాయుడు.**
**-వి.బి.జి రామ్.జి నూతన గ్రామసభలో ప్రజలకు ప్రత్యేక అవగాహన.**

**అనంతగిరి మండలం. అక్టోబర్ 2. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం.జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని అనంతగిరి మండల వ్యాప్తంగా ఉన్న 24. పంచాయతీలలో గ్రామసభలు అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మరియు వేతనదారులు సభలలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ ఏడాది వి.బి.జి. రామ్. జి.నూతన గ్రామసభ కావడం విశేషం.ఈ నేపథ్యంలో, పథకంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు ఉపాధి హామీ సిబ్బంది ప్రత్యేక స్టాళ్లు, ఏర్పాట్లు చేశారు.మండల ప్రగతి గణాంకాలను అనంతగిరి మండల ఏపీఓ సన్యాసినాయుడు మాట్లాడుతూ, మండలంలో ఉపాధి హామీ పథకం అమలు తీరును, బడ్జెట్ వివరాలను లబ్ధిదారులకు వివరించారు. మండలంలో ప్రస్తుతం 14,346 జాబ్ కార్డులు ఉండగా, వాటి పరిధిలో మొత్తం 23,432 మంది వేతనదారులు నమోదై ఉన్నారని తెలిపారు. వీరందరికీ కలిపి సంవత్సరానికి 17,93,250 పని దినాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా యావరేజ్‌గా మొత్తం రూ. 55.94 కోట్ల రూపాయల వేతనాన్ని కూలీల ఖాతాల్లోకి నేరుగా జమ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2026-27 పనుల గుర్తింపుపై టెక్నికల్ అసిస్టెంట్ల సూచనలుదసభలో పాల్గొన్న ప్రతి పంచాయతీ టెక్నికల్ అసిస్టెంట్లు మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులలో నాణ్యత, ముందస్తు ప్రణాళిక చాలా కీలకమని చెప్పారు. రాబోయే 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామాల్లో చేపట్టాల్సిన సిమెంట్ రోడ్లు, చెరువుల పూడికతీత, కాలువల నిర్మాణం, మరియు సామాజిక వనరుల అభివృద్ధి వంటి పనులను ఇప్పుడే ఐడెంటిఫికేషన్ (గుర్తించడం)




చేయాలని సూచించారు. గ్రామసభ ఆమోదంతో ఈ పనుల నివేదికలను ముందుగానే సంసిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు వివరించారు. పారదర్శకతకు పెద్దపీట గ్రామాల్లో జరిగే ఉపాధి హామీ పనుల వివరాలు, సామాజిక తనిఖీ నివేదికలు, మరియు నిధుల ఖర్చులను ఎప్పటికప్పుడు గ్రామ సభల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచుతామని అధికారులు వెల్లడించారు. ఈ సభలలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ఈసీలు, కూలీలు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రణాళికలపై చర్చించారు.

# ప్యాపిలి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**ప్రజా జ్యోతి న్యూస్ ప్యాపిలి, అక్టోబర్ 2** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను ప్యాపిలి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్యాపిలి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి మహాత్మా గాంధీ చిత్రపటానికి పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ నాగార్జున గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం అహింస, సత్యాగ్రహ మార్గాలను అనుసరించి ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. సత్యం, అహింస, శాంతి, సహనం, సోదరభావం వంటి గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని అన్నారు.ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతిభద్రతలను పరిరక్షించడం, చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం పోలీసుల బాధ్యత అని ఎస్ఐ నాగార్జున పేర్కొన్నారు. ప్రజలకు ఏ సమస్య ఎదురైనా పోలీసులను సంప్రదించి సహాయం పొందాలని సూచించారు.గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, శాంతియుతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత గాంధీజీ జీవితాన్ని, ఆయన సిద్ధాంతాలను తెలుసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది గాంధీజీ ఆశయాలను స్మరించుకుంటూ దేశ సేవలో మరింత అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాల్లో శాంతి, పరిశుభ్రత, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో ప్యాపిలి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐలు శ్రీనివాసులు, మురళి, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు.





## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**బాపట్ల అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, పరిశుభ్రత, సేవాభావం వంటి విలువలను ఆచరణ లోకి తీసుకురావాలని బాపట్ల మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ఎస్.ఎస్.ఆర్. కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన, ఆరోగ్యకర మైన సమాజ నిర్మాణం కేవలం అధికారుల బాధ్యత కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే అది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పారిశుధ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసరావు, రెవెన్యూ ఆఫీసర్ అబ్దుల్ జబ్బార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ నజీర్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు, రాచపల్లి ఆసుపత్రులకు స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాలు

**--అవార్డులు అందచేసిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్**
**--పారిశుధ్య నిర్వహణలో ఉత్తమ పనితీరు, పరిశుభ్రత, ప్రజాసేవకు గుర్తింపు**



**కాకినాడ జిల్లా అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలంలోని రెండు ప్రభుత్వ ఆసుపత్రులకు స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు లభించాయి. పారిశుధ్య నిర్వహణతో పాటు ప్రజలకు విశేష వైద్య సేవలు అందిస్తున్న ప్రత్తిపాడు వైద్య విధాన పరిషత్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ), రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఈ అవార్డులకు ఎంపికయ్యాయి. కాకినాడలో శుక్రవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అవార్డులను అందజేశారు. రాచపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి గీతా సుధ, ప్రత్తిపాడు సీహెచ్‌సీ సూపరింటెండెంట్ విద్యా స్రవంతి అవార్డులను స్వీకరించారు. ఆసుపత్రుల పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, వైద్య వ్యర్థాల సమర్థ నిర్వహణతో పాటు రోగులకు అందిస్తున్న సేవల్లో చూపిన పనితీరును పరిగణనలోకి తీసుకుని ఈ అవార్డులు లభించినట్లు వైద్యాధికారులు తెలిపారు.

## కర్నూలు--మచిలీపట్నం రైలు పునరుద్ధరణ





**డోన్ ప్రజా జ్యోతి అక్టోబర్ 2** నంద్యాల జిల్లా డోన్ కార్యాలయం నందు ఏపీ జే పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు ముఖ్య నాయకులు మాట్లాడుతూ సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయడంలో ఏపీజేపీఎస్ చేసిన విజ్ఞప్తికి స్పందన లభించిందని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి నాయకులు తెలిపారు రద్దయినకర్నూలు,మచిలీపట్నం రైలును తిరిగి పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకున్న నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరికి ఏపీజేపీఎస్ కృతజ్ఞతలు తెలిపారు కొద్ది రోజుల క్రితం ఎంపీ శబరి డోన్ పర్యటనకు వచ్చిన సందర్భంగా ఏపీజేపీఎస్ ప్రతినిధులు ఆమెను కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందించినట్టు తెలిపారు.డోన్, కర్నూలు ప్రాంతాల ప్రజలకు రవాణా పరంగా ఎంతో ఉపయోగకరంగా ఉన్న కర్నూలు--మచిలీపట్నం రైలును గతంలో రద్దు చేయడంతో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రైలును తిరిగి పునరుద్ధరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు,ప్రజల రవాణా సౌకర్యానికి గుర్తుంచుకొని,స్పందించిన ఎంపీ శబరి రైలు పునరుద్ధరణకు కృషి చేయడం పట్ల ఏపీజేపీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను కేవలం వార్తల రూపంలో ప్రజలకు తెలియజేయడమే కాకుండా, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి వినతులు అందించడం కూడా జర్నలిస్టుల సామాజిక బాధ్యతలో భాగమని ఏపీజేపీఎస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే రవాణా, మౌలిక వసతులు, స్థానిక సమస్యలను గుర్తించి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు తమ సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఏపీజేపీఎస్ తరఫున నిరంతరం కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రతినిధులు సానుకూలంగా స్పందించడం అభినందనీయమన్నారు. ఏపీజేపీఎస్ ఆధ్వర్యంలో డోన్ నియోజకవర్గంలో ప్రజలు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే అంశాలపై భవిష్యత్తులోనూ తమ పోరాటం, విజ్ఞప్తుల కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఏపీజేపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. శివరామయ్య ఆచారి, రాష్ట్ర కార్యదర్శి జె. విజయ్, కోశాధికారి జయకర్, కమిటీ సభ్యులు రంగన్న గౌడ్, డోన్ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు జెర్మియా, కార్యదర్శి సుధాకర్, కోశాధికారి శ్రీనివాస్ యాదవ్, కమిటీ సభ్యులు పృథ్వీరాజ్, రంగారెడ్డి, సుధాకర్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తరగతి గదులను ఏర్పాటు చేయాలి

**-బీజేపీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ స్వామి**



**నందవరం, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని పూలచింత గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తరగతిగదులు లేక ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ స్వామి అన్నారు. గురువారం నందవరంలో ఎంఈఓ రఘునాథ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఉన్న గ్రామ సచివాలయంను వేరేచోటకి మార్చి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా చూడాలన్నారు. వాటర్ ట్యాంక్ తొలగించి నూతన గదులను ఏర్పాటు చేయాలని వారు కోరారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,